# దేశంలోనే జగన్ రెడ్డి ప్రభుత్వం ఆదర్శం

వివరాలు 3లో




దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 6 డిసెంబర్ 2023 : పేజీలు 13

# కడప టిడిపిలో తులా"భారం"




- -టిక్కెట్‌ల వేటలో కాసుల బేరం
- -కోట్లు కుమ్మరించే వారికే ప్రాధాన్యం
- -చాలాచోట్ల అభ్యర్థులను మార్చే అవకాశం
- -అసంతృప్తులకు ఆజ్యం.. అధిష్టానానికి తల భారం తప్పదా!!

**కడప ప్రత్యేకప్రతినిధి మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ఇరు ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలకు రానున్న ఎన్నికలు పరువు-ప్రతిష్టగా మారాయి. ఎన్నికల్లో గెలిచేందుకు జనం మధ్యకు రకరకాల పథకాలు, హామీలతో వెళ్లి వారితో మమేకం కావడంతో పాటు వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నారు. వీటితోపాటు ఎన్నికల్లో మరో ప్రధానమైన అంశంగా భావించే ఎన్నికల వ్యయాన్ని ఈసారి భారీగా చేసేందుకు రెండు పార్టీలు సిద్ధమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో ఉండేవారికి పార్టీ నుంచి నిధులు బాగా సమకూరే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఉండే ఎమ్మెల్యేలే ఆపార్టీ నుంచి ఎక్కువగా పోటీచేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి.వారు ఎన్నికల్లో కోట్ల కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి దీటుగా ఎన్నికల వ్యయం చేసేందుకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా సిద్ధమవుతుందని చెప్పవచ్చు. ఈ కసరత్తుల నేపథ్యంలో అభ్యర్థులు ఖరారులో ఆపార్టీ తులాభారాన్ని కూడా ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో మిగతా 2లో

# మిచౌంగ్ తుఫానుతో అపార పంట నష్టం...!

- పంట నష్టాన్ని పగడ్బందీగా అంచనా వేయాలి
-జిల్లాలో 40 నుంచి 50 కోట్ల వరకు పంట నష్టం
- కలెక్టర్ గిరీష పిఎస్
-పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు నష్టపరిహారం
- ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో జరిగిన పంట నష్టాన్ని పగడ్బందీగా అంచనా వేసి వెంటనే నివేదికలు పంపాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఉద్యాన, వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మిగతా 2లో





# నేరాంధ్రప్రదేశ్‌గా మారిన ఆంధ్రప్రదేశ్

- స్త్రీలపై నేరాల్లో దేశంలోనే నెంబర్-1
- దళితులపై నేరాల్లో దక్షిణాదిలో నెంబర్-1
- రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే నెంబర్-3
- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారిందని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జాతీయ క్రైమ్ రికార్డు బ్యూరో నివేదిక ప్రకారం 2022 ఏడాదిలో మహిళలపై జరిగిన నేరాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉండడం దురదృష్టకరమన్నారు. అలాగే దళితులపై జరిగిన నేరాల్లో దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉండడం శోచనీయమన్నారు. అంతేకాకుండా వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు పెరిగాయని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర మొదటి స్థానం, కర్ణాటక రెండో స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 3 స్థానంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని పార్లమెంటులో లిఖితపూర్వకంగా ఆమోదించడం పట్ల తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజధానిని తరలించే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి విరమించుకోవాలని తులసిరెడ్డి సూచించారు. 6 సూత్రాల కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృత ప్రచారం చేయాలని తులసిరెడ్డి కాంగ్రెస్ నాయకులను సూచించారు. మంగళవారం జమ్మలమడుగు మండలశాఖ అధ్యక్షుడిగా నియమించబడ్డ ఎన్.పుష్పరాజు, పట్టణాధ్యక్షుడిగా రాజేష్, తదితర నాయకులు తులసిరెడ్డిని శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తులసిరెడ్డిని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, బ్రహ్మానందరెడ్డి తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దొర వారూ, రామయ్య పాలెం రహదారికి మోక్షం లేదా?

### -శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న స్థానికులు,



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట నారాయణరాజుపోడు ఎస్టీ కాలనీ రామయ్య పాలెం రహదారి తెగి పోవడంతో స్థానికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు స్కూళ్లకు కాలేజీలకు పోవాలంటే ఇదే దారిలో పోవాల్సి వస్తుంది. ప్రతి ఏటా ఇదేవిధంగా దారి తెగిపోవడం వల్ల అధికారులు తూ తూ మంత్రాలుగా మట్టిని పేర్చిన తర్వాత దానిపైన బైకులు పాదచారులు వాహనాలు తిరుగుతున్నాయి.మరళ వర్షాకాలం వస్తే యధావిధిగా మట్టి అడ్డుకట్టితే తెగిపోవడం విద్యార్థులకు, స్థానికులకు, అటు ప్రక్కనుండే వ్యవసాయేతర భూములవారికి రాక పోకలకు ఆటంకం కలుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ దొరకు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ ,రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ అరుణ్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్‌సిడిఎస్ నాయకులు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఇటీవల పులివెందుల అర్బన్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అరుణ్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు పులివెందుల పోలీస్ స్టేషన్‌లో కలిసి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో నిరంతరం శ్రమించి, అసాంఘిక శక్తుల, అక్రమార్కుల పాలిట సింహ స్వప్నంగా మారి, సాధారణ ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణకు పునరంకితమై, మంచి పేరు సంపాదించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం రెడ్లచరిత్ర అనే పుస్తకాన్ని ఎస్సైకి అందజేశారు. పులివెందుల ప్రజల ఆదరాభిమానాలను, ఆప్యాయతను చూరగొనేలా, నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తానని, అదేవిధంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన ఆర్‌సిడిఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్రారెడ్డి, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్‌సిడిఎస్ యూత్ కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుల జాబితా విడుదల చేసిన డిసిసి

### -డీడీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్



**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని 6 నియోజకవర్గాల లోని మొత్తం 36 మండలాలకు నియమితులైన మండల అధ్యక్షుల జాబితాను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మండల అధ్యక్షులు పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. 2024 లో జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్లువున్న, లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులందరూ రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని లక్ష్యంతో ముందుకు దూసుకువెళ్తూ కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలని ఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు కత్వాల్ మహ్మద్ రఫీ, జిల్లా డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ జిల్లా మీడియా చైర్మన్ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్, డిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు ఆఫ్రిన్, రాయచోటి నియోజకవర్గం మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, ఖాదర్ ఖాన్,కె నాగరాజు,ముస్తాక్, శంకర్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే జగన్ రెడ్డి ప్రభుత్వం ఆదర్శం : వైకాపా నేతలు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**దువ్వూరు మండలంలోని పెద్ద జొన్నవరం సచివాలయం పరిధి లో, "ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,జె.సి.ఎస్. కన్వీనర్స్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, యేమిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డిలు మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి నాయకు లు, గృహ సారధులు, సచివాలయ వాలంటీర్లు అందరూ కలిసి, ప్రతి ఇంటి వద్దకు వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, జగనన్న ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి గల తేడాను ప్రజల వివరించాలన్నారు.ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్క పెద్ద జొన్నవరం సచివాలయ పరిధి పెద్ద జొన్నవరం, నేలటూరు, గ్రామాలలో వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 28 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చిరాకి భాష, జేసిఎస్ కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచ్ మరియమ్మ ఎంపిటిసి కానాల సంగీత,వైఎస్ఆర్సిపి నాయకులు ముక్కర నరసింహారెడ్డి, జిల్లెల్ల గోవిందరెడ్డి, టీ పి వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మిచౌంగ్ తుఫానుతో అపార పంట నష్టం...!

**(మొదటి పేజీ తరువాయి)** పంచం సుకుమార్ రెడ్డి లు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాలలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలన్నింటికీ నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యాన, వ్యవసాయ అధికారులు అందరూ ఈరోజు నుంచే పంట నష్టం అంచనా వేసి వెంటనే నివేదికలు పంపాలన్నారు. జిల్లాలో దాదాపు 40 నుంచి 50 కోట్ల వరకు పంట డ్యామేజ్ జరిగినట్లు అంజనా వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నేటి వరకు 2700 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందని పది రోజుల లోపల పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందన్నారు. ఉద్యాన, వ్యవసాయ అధికారులు సమన్వయంతో జిల్లా మొత్తం తిరిగి పట్ట నష్టాన్ని పగడ్బందీగా అంచనా వేసి నివేదికలు తమకు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్నిరకాలుగా ఆదుకునేందుకు చర్యలు చేపట్ట డం జరుగుతుందని పంట వేసి నష్టపోయిన రైతులెవరూ ఆందోళన చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా రైల్వేకోడూరూ భారీ వర్షాలు కురవడం జరుగుతోందన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎక్కువగా అరటి, బొప్పాయి పంటలు డ్యామేజ్ అయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నారన్నారు. రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఒక ఎకరా కూడా మిస్ కాకుండా పంట వేసి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహా రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇప్పటివరకు కేవలం ఒక రైల్వేకోడూరు నియోజకవర్గంలోనే 30 కోట్ల వరకు పంట నష్టం జరిగినట్లు గుర్తుచేయడం జరిగిం దన్నారు. త్వరలో పంట



నష్టం నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపి రైతులందరికీ పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె మండలాలలో తుఫాను దాటికి పడిపోయిన అరటి పంటను కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కడప టిడిపిలో తులా"భారం"

**(మొదటి పేజీ తరువాయి)**పోరాడేందుకు అభ్యర్థుల ఖరారు లో తెలుగుదేశం పార్టీ డబ్బున్న వారికే టికెట్లు అన్న సంకేతాలను ఇస్తున్నట్లు చెప్పవచ్చు.

**తులాభారమే శిరోభారం అవుతుందా!**

తెలుగుదేశం పార్టీ వచ్చేఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యయానికి ఏ మాత్రం తగ్గేది లేదంటూ కాసులు సమకూర్చే ప్రయత్నంలో అభ్యర్థుల ఖరారు చేయడం చివరకు అధిష్టానానికే శిరోభారం అయ్యే పరిస్తితులు కాని పాటిస్తున్నాయి. పార్టీలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారిని, అప్పటినుంచి పార్టీ కోసం కష్టపడుతూ వస్తున్న ఇన్చార్జులను కాదని కొత్త వారికి టిక్కెట్లు ఇచ్చే పరిస్తితులు పార్టీలో అసంతృప్తులకు ,వర్గ విభేదాలకు ఆజ్యం పోసే పరిస్తితులు కనిపిస్తున్నాయి.ఉమ్మడి కడప జిల్లాలో గతంలో పోటీ చేసిన వారికి కాకుండా కొన్ని చోట్ల ఇన్చార్జిలను మార్చడం, కొన్ని చోట్ల ఇంచార్జిగా ఉన్న వారికి ప్రాధాన్యం లేకుండా పోవడం తో అసంతృత్తులు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు తోడు ఇప్పుడు వారికి టిక్కెట్లు కాదని కొత్తవారిని తీసుకురావడం తెలుగుదేశం పార్టీలో ఒక రకంగా సాహసమే అవుతుంది .ఈ పరిణామాలు వర్గ పోరే కాదు వెన్నుపోట్లకు దారితీస్తుంది అన్న ఆందోళన పార్టీ వర్గాల్లో కూడా వ్యక్తం అవుతోంది.

**రిజర్వ్డు నియోజకవర్గాలైన సరే..**

ఉమ్మడి కడప జిల్లాలోని జనరల్ నియోజకవర్గాలే కాకుండా ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలకు కూడా సీట్ల కేటాయింపు తులాభారాన్ని ప్రామాణికంగా తీసుకున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రైల్వే కోడూరు అసెంబ్లీ నియోజకవర్గ రిజర్వ్ డు స్థానాలుగా ఉన్నాయి. ఇక్కడ కూడా గతంలో పోటీ చేసి పార్టీలో కొనసాగుతున్న వారికి ఇప్పటివరకు టికెట్లు ఖరారు చేయలేదు. పైగా ఈ రెండు చోట్ల అభ్యర్థులను మార్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది .బద్వేల్ లో ఇప్పటికే రోషన్న అనే ఇంజనీర్ ను దాదాపు ఖరారు చేసినట్లు చెప్పుకొస్తుండగా రైల్వే కోడూరులో కూడా ఎన్నారై మహిళను బరిలో దింపే అవకాశాలు తెలుగుదేశం పార్టీ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు చూస్తే ఇక్కడ కూడా ఎన్నికల్లో బాగా వ్యయం చేసేసత్తా ఉన్న వారికే అవకాశం కల్పిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఇదే జరిగితే ఈ రెండు సార్లు కూడా అసంతృప్తులు బయలుదేరే అవకాశం ఉంది .సామాజిక పోరు కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎస్సీలకు రిజర్వ్ డు అయినప్పటికీ ఎన్నికల వ్యంయ కోసం అధిష్టానం నేతలు కొంత మొత్తాన్ని ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే సూచించిన మొత్తాన్ని పార్టీకి డిపాజిట్ చేయాలని మాట్లాడుతున్నట్టు కూడా అక్కడక్కడ చర్చలు జరుగుతండడం చూస్తే సీట్ల కేటాయింపులో తెలుగుదేశం పార్టీ కోట్లు కుమ్మరించే వారికే ప్రాధాన్యం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే కోడూరు, బద్వేలే కాదు రాయచోటి, రాజంపేట, కడప లపై కూడా పార్టీ ఇలాంటి వైఖరే అనుసరిస్తుందా అన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రాయచోటిలో ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. వీరిలో ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ రెడ్డి తో పాటు మరో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ,మరో నేత రాంప్రసాద్ రెడ్డిలు ఉన్నారు. ఇక్కడ కూడా వైసిపి దీటుగా ఎన్నికల్లో వ్యయం చేయాలంటే ఆర్థికంగా అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుంది .ఈ యోచనతో నే తెలుగుదేశం పార్టీ ఉన్నట్లు సమాచారం .ఈ నేపథ్యంలో టికెట్ అడుగుతున్న ఒక నాయకుడిని ఎన్నికల కోసం సూచించిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోరడంతో ఆ నాయకుడు ఆ మొత్తాన్ని సమకూర్చే ప్రయత్నాల్లో ఇబ్బంది పడ్డట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.దీంతో అక్కడ కూడా జనంలో ఉండే వారితో పాటు డబ్బులు కూడా పరిశీలనలోకి తీసుకొని టికెట్ ఖరారు చేసే వకాశాలు ఉన్నాయి. కడప అసెంబ్లీ టిక్కెట్ ఖరారు అంశంపైన కూడా ఇలాంటి చర్చలే జరుగుతున్నాయి .కడప అసెంబ్లీ ఇన్చార్జిగా ఇప్పటికే ఆర్ మాధవి రెడ్డిని పార్టీ నియమించింది. టిక్కెట్ కూడా తమకే అని వారి వర్గీయులు ధీమాగా ఉన్నారు .అయితే స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలంటూ మాజీ ఇన్చార్జి అమీర్ బాబు ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు .కడపలో ఈ ముగ్గురు మధ్య సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి పార్టీకి తులభారంగానే మారింది. వీటితోపాటు రాజంపేటలోనూ టిక్కెట్ కోసం పోటీ పడుతున్న వారు ఆర్థికంగా కూడా ఖర్చు చేసేందుకు పార్టీ సూచించిన మేరకు సిద్ధంగా ఉంటేనే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు. ఇక్కడ కూడా తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్సీ చెంగల్ రాయుడు, ప్రముఖ విద్యా సంస్థల అధినేత, రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి జగన్మోహన్ రాజు,మరో నేత నరహరిలు ముగ్గురు పోటీ పడుతున్నారు.వీరిలో ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా మిగిలినవారు అసంతృప్తి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాకపోతే ఇక్కడ పొత్తులో జనసేనకు టికెట్ కేటాయించే పరిస్థితులు కూడా ఉన్నట్లు తెలియడం ఆసక్తికరంగా మారింది.ఈ నియోజకవర్గాలే కాకుండా మరో ఒకటి ,రెండు చోట్ల టిక్కెట్టు తమకే అనుకుంటున్న వారు టికెట్ ఖరారు నాటికి ఎన్నికల వ్యయం సూచించిన మేరకు సమకూర్చే పరిస్థితి లేక పోతే అక్కడ కూడా అందుకు సమర్థమైన నాయకులకు టికెట్ ఇచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు. అయితే ఇలాంటివే జరిగితే ముందు నుంచి టిక్కెట్ ఆశించేవారు, ఇప్పటికీప్రయత్నించేవారు ఎలాంటి వైఖరి అవలంభిస్తారు. వారిని ఏ విధంగా సంతృప్తి పరచాలి అనేది పార్టీ అధిష్టానానికి శిరోభారమే అవుతుందని చెప్పవచ్చు.

# రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ల పరిస్థితి అత్యంత దారుణం...

## -రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:**



రాష్ట్రంలో పంచాయతీల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో 3 కోట్ల 50 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారాని కనీస అవసరాలు ప్రభుత్వం కల్పించటం లేదన్నారు.సీఎం జగన్ గ్రామీణ ప్రజలను చిన్న చూపు చూస్తున్నారన్నారు.త్రాగునీరు, శానిటేషన్, లైటింగ్ కల్పించటంలో విఫలం అయ్యారన్నారు. అవకాశం లేక సర్పంచు లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అప్పులు చేసి వసతులు కల్పిస్తే బిల్లులు రాక, ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన చాలాసార్లు చోటుచేసుకున్నాయన్నారు. సర్పంచుల విధులు నిధులు ప్రభుత్వం లాగేసుకుందన్నారు. అధికారాలు సర్పంచుల కు ఇవ్వకుండా సచివాలయానికి వాలంటీర్ లకు ఇచ్చారన్నారు.సర్పంచ్ కన్న వాలంటీర్ కు ఉన్న పవర్ ఎక్కువని, సర్పంచ్ కన్న వాలంటీర్ కు జీతం ఎక్కువ అన్నారు.గ్రామ పంచాయతీ ల ఆధ్వర్యంలో సర్పంచ్ ఆధీనంలో పని చేయాల్సిన పంచాయతీ సిబ్బంది,చట్ట వ్యతిరేకంగా సచివాలయాలు నిర్మించి వారికి విధులు బదిలీ చేశారన్నారు. సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు సర్పంచుల ఆధీనంలో పని చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఉపాధి హామీ నిధులు గతంలో సర్పంచ్ ఆధీనంలో వుండేవి, వైసీపీ వచ్చిన తరువాత ఉపాధి హామీ నిధులు సొంత ప్రయోజనాలకు వాడుకోవటం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం హామీ 2006 ప్రకారం నిధులను పంచాయతీలకు అప్పజెప్పాలని,సొంత పార్టీ సర్పంచుల కూడా అధికారాలు లేవు వేధింపులకు గురి చేస్తున్నారు, పాము తన పిల్లలను తానే చంపినట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.ఈ పోరాటం ప్రభుత్వం దిగివచ్చే వరకు ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి,మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, అడ్వకేట్ గుర్రప్ప యాదవ్, టప్పమహబూబ్ బాషా,,టి డి పి జిల్లా కార్యదర్శి సి.సిద్దయ్య రాష్ట్ర సర్పంచుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవర సిరి బండి రస్తా విషయం లో రాజకీయాలు చేయొద్దండి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో దేవర సిరిబండి రస్తా విషయంలో అధికారులు, నాయకులు మాట్లాడి రహదారికి సంబంధించి ఒకకొలిక్కి తీసుకొచ్చామని అది తెలుసుకో కుండా టిడిపి నాయకులు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సిరిబండి రహదారిపై లేనిపోని రాద్ధాంతం చేయడం సబబుకాదని




పట్టణ బలిజ సంఘ పెద్దలు వెంకటసుబ్బయ్య , పులివెందుల పట్టణ అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాదు, కడియాల లక్ష్మీనారాయణ, సాయి, ఆంజనేయులు, సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బలిజ సంఘం లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాడిచర్ల వంశీయులు పాత సంత మార్కెట్ వితరణంగా ఇచ్చిన విషయం అందరికీ తెలుసన విషయమేనని జనాభా పెరగడంతో పులివెందుల రూపురేఖలు మార్చాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇక్కడ ఉన్న కూరగాయల మార్కెట్ ను ఊరి బయటకు మార్చడం జరిగిందన్నారు. గతంలో వారపు సంత ఇరుకుగా ఉండడంతో ఇక్కడనుండి అక్కడికిమార్చడం ఇక్కడ పదిమంది బతికేందుకు కాంప్లెక్స్ నిర్మించ డం జరిగిందన్నారు. పులివెందుల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా, నూతన కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారని దీనికి సంబంధించి దేవర సిరివండి వెళ్లేందుకు మార్గం ఎత్తుగా వస్తున్నాడంతో ఈ విషయాన్ని ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి దృష్టికి, తీసుకెళ్లడం జరిగిందని మార్గానికి సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు కూడా చెప్పారని, ఇటీవలే కలెక్టర్, వైయస్ మనోహర్ రెడ్డి సమక్షంలో దేవర సిరబండి రోడ్డు సంబంధించి ట్రయల్ రన్ చేయడం జరిగిందని అప్పుడు ఆ మార్గం కొంత ఇబ్బంది కలిగినది వాస్తవమేనని దీనికి సంబంధించి వెంటనే కలెక్టర్ మార్గానికి సంబంధించి ఇబ్బంది ఉంటే వెంటనే సరి చేయాలని అధికారులకు సూచించారు.

# ఏనుగు దాడిలో వ్యక్తి మృతి

**పీలేరు మేజర్ న్యూస్:** పులిచెర్ల మండలం పీలేరు సమీపంలోని కల్లూరు మిట్టపల్లికి చెందిన పి



మస్తాన్ (37) అనే యువకుడ్ని ఏనుగుల గుంపు తొక్కిచంపిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం కల్లూరులో చోటుచేసుకుంది. ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఏనుగుల గుంపుమామిడి తోటద్వారా అడివిలోకి వెళుతుండగా అక్కడే పశువులు మేపుకుంటున్న మస్తాన్‌పై దాడిచేసి తొక్కి చంపాయి. ఎస్సై మాట్లాడుతూ ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయని రైతులు గ్రామస్తులు పశువులను, మేకలను గొర్రెలను అడవిలోకి తీసుకెళ్లరాదని వాటిని ఈ ప్రాంతం నుండి తరిమి వేయుటకు అటవీ శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# పీలేరు టిడిపి అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డి... ప్రకటించిన చంద్రబాబు



**పీలేరు మేజర్ న్యూస్:** 20, 24 మార్చి లేదా ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సంవత్సరానికి మునిపే ప్రకటించారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉన్నది.సొంత గ్రామం కలికిరి మండలం నగిరిపల్లి ఇతని తాత నల్లారి వెంకట సుబ్బారెడ్డి 100 ఎకరాల భూస్వామి చుట్టుపక్కల గ్రామాల రైతులను ఆర్థికంగా ఆదుకునేవారు. సంసార గొడవలు గ్రామాలలో గొడవలపై నగిరిపల్లిలో రచ్చబండ వద్ద తీర్పులు చెప్పేవారు. ఈ గ్రామానికి పోలీసులు వచ్చేవారు కాదు. పేద ఆడబిడ్డల కళ్యాణాలకు తగిన ఆర్థిక సహాయం చేసేవారు . ఇతని తండ్రి నల్లారి అమర్నాథరెడ్డి 1952 లో శాసనసభ్యునిగా పోటీ చేసి గెలిచారు. మాజీ ప్రధానులు దివంగత ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు లకు అనుంగు శిష్యుడు ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తిరుపతి నుండి మదనపల్లికి పోతూ మార్గమధ్యంలోని రొంపిచర్ల , కలికిరిలో జరిగిన బహిరంగ సభలలో ఆమెహిందీలో ప్రసంగించారు. ఆ హిందీ ప్రసంగాన్ని అమర్నాథ్ రెడ్డి తెలుగులో అనువదించారు.1971 పీవీనరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన మంత్రివర్గంలో సహకార శాఖ మంత్రిగా ఉన్నారు. అమర్నాథ్ రెడ్డి మృతి చెందినప్పుడు అంత్యక్రియలకుపీవీ నరసింహారావు కలికిరికి హాజరు అయ్యారు. కిషోర్ కుమార్ రెడ్డి అన్న నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి నాలుగు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిచారు. ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కు అత్యంత సన్నిహితుడు ఆయన అకాల మరణంతో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో సుమారు 1000 కోట్ల రూపాయలతో పీలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు అన్నదమ్ముల మధ్య విభేదాలు రావడంతో కిషోర్ కుమార్ రెడ్డి సుమారు 600 వాహనాలతో విజయవాడకు పోయి విజయవాడకు పోయి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. ఇతని బలం బలగాన్ని గుర్తించిన చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2019లో జరిగిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీ అభ్యర్థిగా చింతల రామచంద్రారెడ్డి పోటీ చేశారు. చింతల రామచంద్రారెడ్డి కు 82946 ఓట్లురాగా కిషోర్ కుమార్ రెడ్డికు 75309 ఓట్లు వచ్చాయి కేవలం 7637 ఓట్ల తేడాతో ఓటమి పొందారు. రెండుసార్లు ఓటమి పొందడంతో ను ప్రస్తుతం టిడిపికు అనుకూల పవనాలు ఉండడంతో గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# వర్షానికి పడిపోయిన అరటి తోటలను పరిశీలిస్తున్న బత్యాల

## -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల డిమాండ్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు మంగళవారం నాడు రాజంపేట మండలంలోని సుండువారిపల్లి, వెంకటపల్లి, వరదయ్యగారిపల్లి, మేకవారిపల్లి, మిట్టమీదపల్లి, కొల్లావారిపల్లి, శవనవారిపల్లి, గొందివారిపల్లి, బ్రాహ్మణపల్లి,గుండాలపల్లి, పెద్దకారంపల్లి, చెర్లోపల్లి, మునక్కాయల పల్లి ఇంకా పలు గ్రామాల్లో అరటి తోటలు సుమారు 500 ఎకరాల్లో నేలమట్టమవగా సుండువారిపల్లి, వెంకటపల్లి, వరదయ్యగారిపల్లి, మేకవారి పల్లి, మిట్టమీదపల్లి గ్రామాలకు వెళ్లి రైతులు నష్టపోయిన అరటి



తోటలను పరిశీలించి చరవాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటి తోటలు రాజంపేట మండలం సుండువారిపల్లిలో గన్నే సుదర్శన్ నాయుడు - 8 ఎకరాలు, వెంకటపల్లిలో గన్నే అంజి నాయుడు -5 ఎకరాలు మేకవారిపల్లి లో మేకా నరసింహ -5 ఎకరాలు మేకా రమణయ్య - 8 ఎకరాలు, గన్నే సుబ్బనరసయ్య-10 ఎకరాలు, వరదయ్యగారి పల్లిలో కొల్లి నారాయణ -5ఎకరాలు, కొల్లి వెంకటసుబ్బయ్య - 3.65 ఎకరాలు, సన్ను వెంకటయ్య-5 ఎకరాలు, కాపెర్ల రాములయ్య -2 ఎకరాలు, కాపెర్ల శ్రీనివాసులు-2.5 ఎకరాలు, కాపెర్ల నాగేశ్వర - 2.5 ఎకరాలు, పాలేటి చంద్రయ్య-3 ఎకరాలు, నల్లపనేని లక్ష్మీనరసయ్య-3 ఎకరాలు, కామినేని గురవయ్య-1 ఎకరా, సుండువారిపల్లిలో సింగన రామయ్య -6 ఎకరాలు, సింగన మనెయ్య -6ఎకరాలు, మిట్టమీదపల్లిలో మాడిపూరి చంద్రశేకర్ -6 ఎకరాలు, నాగినేని నాగేశ్వర నాయుడు-3 ఎకరాలు, పత్తిపాటి రవి-10 ఎకరాలు, మర్రిపూటి రెడ్డయ్య-2 ఎకరాలు, సింగణ మనెయ్య-8 ఎకరాలు, కాటం నారాయణమ్మ-1.5 ఎకరాలు సంబంధించిన భూములకు వెళ్లి నేలకొరిగిన అరటి పంటను పరిశీలించారని ఇంకా ఇలా మండలం మొత్తం మీద సుమారు 500 ఎకరాల పంట నేలకొరిగి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకుని రైతులకు నష్టపరిహారం అందజేయాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు.లివెంటనే అగ్రికల్చర్ అధికారులు దెబ్బతిన్న పంటను పరిశీలించి నష్టపరిహారం అందేలా సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, తెలుగు రైతు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మేక నరసింహ నాయుడు, సతీష్ నాయుడు, రమణ నాయుడు, మాజీ సర్పంచ్ పత్తిపాటి రవి, తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయకుమార్, సింగనమల నాగార్జున, బూత్ కన్వీనర్ నూగల రమేష్, అనుగోల విజయ్ కుమార్, బూత్ కన్వీనర్ మల్లెం నరేష్ ఇంకా పెద్ద ఎత్తున రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటింగ్ కేంద్రాలపై అపోహాలు తొలగించడానికి

**జమ్మలమడుగు అర్బన్, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కొందరు అపోహ పడుతున్నారని, వాటిని నివృత్తి చేసేందుకే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఏఎస్ఓ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎత్తపు వారి కాలనీలో పోలింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ అధికారులు ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఈవీఎంల ద్వారా తమకు నచ్చిన వ్యక్తికి ఎలా ఓటు వేయాలి, ఎక్కడ భద్రపరుస్తారు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, బిఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఓ సూర్యనారాయణ

## మీ చాంగ్ తుఫానుతో భారీగా నష్టపోయిన కూరగాయల రైతులు



**రామాపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని నల్లగుట్ట పల్లి గ్రామం కొత్తపల్లికి చెందిన సూరం రాఘవరెడ్డి కట్టే టమాటో కూరగాయ లు చేతికొచ్చే సమయంలో మీచాంగ్ తుఫాన్ తో కురిచిన భారీ వర్షానికి చిక్కుడు అనప అలసంద పంటలు నేలమట్టమయ్యాయి దీంతో నష్టపోయిన రైతులను మన జగనన్న ప్రభుత్వం నష్టపోయిన రైతులకు గుర్తించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి మరియు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## విస్తృతంగా పంట పొలాల పరిశీలించిన ఏడిఏ



బద్వేల్ మేజర్ న్యూస్:బద్వేలు వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజ మిచాంగ్ తుఫాను వలన నాలుగు మండలాల అగ్రికల్చర్ ఆఫీసర్ లతో టెలికాన్ఫరెన్స్ పెట్టి ప్రాథమిక పంట నష్టాలను కనుగొన్నారు అలాగే గోపవరం మండలంలో విస్తృతంగా పర్యటించి తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటపొలాలను స్వయంగా సందర్శించారు పిపి కుంట గ్రామం లో పెద్దపోలు నరసయ్య వరి పంటపొలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి అరవింద్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, ఆర్బిమిత్ర ఫనీంద్ర, గ్రామరైతులు పాల్గొన్నారు.

## తుఫాన్‌కి నేలకొరిగిన పండ్ల తోటలు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**



అన్నమయ్య జిల్లా లో మిచౌంగ్ తుఫాన్ బీభత్సం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం లోని పలు ప్రాంతాలు అయిన హస్తవరం, కొత్తపల్లి, పుల పుత్తూరు, మంటపం పల్లి మరియు చిట్వేలి పలు ప్రాంతాలలో నిన్న కురిసిన భారీ వర్షాలు మరియు ఈదర గాలుల వలన నేలకొరిగిన అరటి తోటలు మరియు బొప్పాయ తోటలను పర్యవేక్షిచడం జరిగింది.ఈ తుఫాన్ ప్రభావము వలన రైతులు సంవత్సరం పొడువునా కష్టపడి పెంచి రక్షించు కున్న పంటలు అకాల వర్షం గాలులు వలన పంట చేతికి అందకుండా నష్టపోయారు అని రైతుల కష్టం హృథా అయింది అన్నారు రైతులకు రావలిసిన నష్ట పరిహారం సకాలం లో అందజేయాలని డిమాండ్ చేశారు . 2007 నుండి ఉన్నటువంటి కేంద్ర పథకం (వెదర్ బెనిఫిట్ క్రాప్ ఇన్సూరెన్స్ క్లైమ్ )క్రాప్ డేమేజ్ ద్వారా రైతులకు న్యాయంగా రాష్ట్ర ప్రభుత్వం అందచేయడం లేదు అని రైతు వద్దకు వచ్చి ఫోటోలు దిగడం ఓదార్పు మాత్రమే ఉంటుంది అని వారికి అందవలసిన పంట నష్ట పరిహారాము,రావలసిన నిధులు రైతులకు అందం లేదు అని తెలిపారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల పట్ల ఉదార భావం తో రైతులకు న్యాయం చేయాలని సాయి లోకేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా ఉప అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, రూరల్ మండల అధ్యక్షుడు కుమార్, రాజు,రాఘవ, చిన్న, తోట రామయ్య మరియు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీవీ ప్యాట్ల పనితీరుపై ఆర్డీఓ కార్యాలయంలో అవగాహన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం మంజూరు చేసిన వీవీ ప్యాట్ల పనితీరుపై మదనపల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఆర్డీఓ ఎం.ఎస్.మురళి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం కల్పించారు.ఈ సమావేశానికి అధికార వైకాపా నుండి జింకా వెంకటా చలపతి,తెలుగుదేశం పార్టీ నుండి ఆర్.జె.వెంకటేష్,దేవరింటి శ్రీనివాసులు, జనసేన పార్టీ నుండి జంగాల శివరాం రాయల్,భారతీయ జనతా పార్టీ మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పి.భగవాన్,ఇతర పార్టీల నాయకులు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆర్డిఓ వీవీ ప్యాట్ మిషన్ గురించి వారికి వివరించారు.మిషనులో పొందుపరిచిన పార్టీలకు గుర్తులు,ఓటు వేయాల్సిన విధానాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అధునాతన సాంకేతిక విధానంతో కేంద్ర ఎన్నికల సంఘం వీవీ ప్యాట్ మిషన్లను రూపొందించిందన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఏపీలో ఈ మిషన్లు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటిపై ఆయా పార్టీ నాయకులు వారి నాయకులు,కార్యకర్తలకు వివరించారు.అదేవిధంగా రాజకీయ నాయకుల సందేహాలను నివృత్తి చేశామన్నారు.దీంతోపాటు ఓటరు జాబితాపై



మరోసారి అధికారులతో సమీక్ష నిర్వహించి లోపాలను సవరిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి తహసిల్దార్ మహబూబ్ చాంద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



పంటలను పరిశీలిస్తున్న తహసిల్దార్, వ్యవసాయశాఖధికారి, నీట మునిగిన వరి పంటను చూపిస్తున్న రైతు, నేలకొరిగిన జొన్న పంట

**చెన్నూరు మేజర్ న్యూస్:** మిచాంగ్ తుపాను కారణంగా మండలంలో గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి రామనపల్లి,గుబ్బంపాడు, చిన్నమాచుపల్లి, కనపర్తి,శివాలపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి,జొన్న, మినుము,శనగ, నువ్వుల పంటలు నేల కొరిగి,నిటమునిగి దెబ్బతిన్నట్లు మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి తెలిపారు.వర్ష ప్రభావానికి నేల కొరిగి,నిటమునిగి దెబ్బతిన్న పంటలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి తోపాటు తహసీల్దార్ అలీఖాన్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎర్రసాని మోహన్ రెడ్డి,ఆయా రైతు భరోసా కేంద్రం సిబ్బందితో కలిసి పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేశారు.ప్రాథమిక అంచనా ప్రకారం వరి 250 ఎకరాల్లో,జొన్న 150,మినుము 80, శనగ 50 ఎకరాల్లో నష్టం జరిగినట్లు ఏవో తెలిపారు.పంట నష్టం అంచనా నివేదికను పూర్తిస్థాయిలో చేపట్టి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.ఈ పరిశీలనలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,వైసీపీ చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,నిరంజన్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు వారిష్,గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ కుమార్ రెడ్డి,రామకృష్ణా రెడ్డి,రెవెన్యూ సిబ్బంది,రైతులు,పాల్గొన్నారు.

## రైతుల నడ్డి విరిచిన మీచౌంగ్ తుఫాన్

**-పంట నష్టంపై కలెక్టర్‌తో మాట్లాడిన రాజంపేట ఎమ్మెల్యే మేడా**



తుఫాన్ కారణంగా రాజంపేట పరిధిలో నేల ఒరిగిన అరటి తోటలు, (అరటి పంటల నష్టపరిహారంపై కలెక్టర్‌కు పోన్ ద్వారా మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా) గడికోట చిన్నాగిరెడ్డి పల్లెలో అరటి తోటలోకి ఎక్కువగా నీరు రావడంతో పూర్తిస్థాయిలో నష్టపోయిన రైతులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పై "మిచౌంగ్" తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాజంపేట మరియు రైల్వే కోడూరు, తదితర ప్రాంతాలలో తుఫాన్ ప్రభావం వలన పింఛా డ్యాం నుండి భారీగా వరద నీరు ప్రవహిస్తున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట రైల్వే కోడూరు ల ఎమ్మెల్యే లు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి మరియు కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా మీచౌంగ్ తుఫాను ప్రభావంతో ఎక్కువగా అరటి గెలలు కలం లోనికి నీరు రావడమే కాకుండా గాలి ఎక్కువ వీచడం తో అరటి తోటలో గెలలు నేల మట్టం అయ్యాయి. దీంతో రైతులు లక్షల రూపాయలు నష్టపోయారని పంట నష్టం పై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ పీ ఎస్ తో మ్మెల్యే ఫోన్ ద్వారా సమాచారం అందజేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఎవరూ కూడా దయచేసి లోతట్టు ప్రాంతా లైన వాగులు, వంకలు మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు గోడలు దగ్గరికి వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలనీ ఆయన హెచ్చరించారు. ఈ తుఫాన్ ప్రభావంతో చర్లపల్లి, హెచ్ కొత్తపల్లి, ఆకేపాడు, వరదయ్యగారి పల్లి, పెద్దకారం పల్లి, పులుపుతూరు వీరబల్లి మండలంలోని గడికోట మరియు అనేక గ్రామాలు నియోజకవర్గంలోని అన్ని మండలాలో మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన ఆరటి పంట రైతులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక నష్టం అనంతరం సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతూ తక్షణమే ఆరటి పంట రైతులుకు నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే లు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు

**- మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు పై అసత్య ఆరోపణలు చేయడం టిడిపి నాయకులకు తగదని తెలిపారు. గతంలో మున్సిపల్ ఛైర్మన్ గా పనిచేసిన ఆసం రఘురామిరెడ్డి ఛైర్మన్ పదవికి కళంకం తెచ్చారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి గతంలో పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేశారని అలాగే తనకు కేటాయించిన కౌన్సిలర్ బీఫారం అమ్ముకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘంటసాల వెంకటేశ్వర్లు లాంటి వ్యక్తులను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇరుప్రక్కల కూచబెట్టుకొని ఎమ్మెల్యే రాచమల్లు పై అసత్య ఆరోపణలు చేయడం తగదని సూచించారు. 45 కోట్ల కాంట్రాక్టు పనులు చేస్తున్నది టిడిపి నాయకుడే అని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి గుర్తించాలని, ఒకేవ్యక్తికి కాంట్రాక్టులు కట్టపెడుతున్నామంటూ మాజీ ఎమ్మెల్యే వరద చేసిన వ్యాఖ్యలు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. మున్సిపల్ కాంటాక్ట్ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, డిసెంబర్ 14వ తేదీన మునిసిపల్ పరిధిలో దాదాపు 5 కోట్ల రూపాయల పనులకు టెండర్లు పిలవనున్నట్లు, టిడిపి నాయకులు కూడా టెండర్లలో పాల్గొనవచ్చు అని ఇందులో తమకు వచ్చిన నష్టం ఏమీ లేదని నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయమని బంగారు రెడ్డి తెలిపారు ఎవరి దగ్గర తాము లంచాలు పుచ్చుకోలేదని అలా పుచ్చుకొన్నట్లు నిరూపించగలిగితే తాను వైస్ ఛైర్మన్ పదవికి అలాగే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే రాచమల్లు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకని టిడిపి నాయకులు తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి శేఖర్‌రెడ్డి దాదాపు 45 కోట్ల రూపాయల మున్సిపల్ అభివృద్ధి కాంట్రాక్టు పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇకనైనా టిడిపి నాయకులు అభివృద్ధికి సహకరించి నిరాధారణమైన ఆరోపణలు అవాస్తవాలు ప్రచారం చేయటం మానుకోవాలని హితువు పలికారు. సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజీ, వైసీపీ నాయకులు రాగా నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



# మీచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**పోతుగుంట రమేష్ నాయుడు**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మీచౌంగ్ తుఫాన్ వల్ల రాజంపేట పరిధిలోని రాజంపేట మండలం సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల్లో అరటి బొప్పాయి పంటలు పండించిన రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారు వారి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా రాజంపేట మండల పరిధిలోని సుండువారిపల్లి సింగనవారిపల్లి మిట్టమీద పల్లి చుట్టుపక్క గ్రామాల్లో బిజెపి బృందం పంటల నష్టపోయిన రైతులను పరామర్శించి ఓదార్చడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రైతుల ఎంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోతున్నారని ఒక ఎకరా అరటి పండించడానికి సుమారు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని పంట పండి ఆలయం బాగా వస్తే ఒక ఎకరాకు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు రైతులకు ఆదాయం వస్తుందని ఇటువంటి సమయంలో ఈ ప్రకృతి వైపరీత్యామైన తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే రైతుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి వారి పంట నష్ట వివరాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సరైన సమయంలో పంట నష్టపరిహారంఅందేలా చూడాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గుడారు లక్ష్మీనారాయణ చౌదరి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు రైల్వే కోడూరు అసెంబ్లీ ఓ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి పాటి నవీన్ కుమార్ రైతులు ది తీయల సుబ్బరాయుడు సుండు వెంకటసుబ్బయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

**–టిడిపి నేత గంటా నరహరి**

**రాజంపేట:ప్రతినిధి మేజర్న్యూస్:** రాజంపేట నియోజకవర్గంలో మీచౌంగ్ తుఫాన్ వల్ల నియోజకవర్గంలోని రాజంపేట, వెంకట రాజంపేట, ఊటుకూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట, సుండుపల్లె పలు గ్రామాలలో అరటి, బొప్పాయి పంటలు పండించిన రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారని టిడిపి నియోజకవర్గ నాయకుడు గంటా నరహరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా నియోజకవర్గంలో విపరీతమైన గాలులు,వర్షాభావం వలన చేతికి వచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు నష్టపోయిఅప్పులపాలుఅవుతున్నారన్నారు. నష్టపోయిన రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వం పంటబీమా పథకం ద్వారా రైతును పూర్తిగా ఆదుకోవాలని అన్నారు. రైతుకు ఎకరాకు అరటి సుమారు 50 వేల రూపాయల మేర ఆర్థిక సాయంచేయాలనిఆయన డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వంఆదుకోవాలని, ఉద్యానవన శాఖ అధికా రులు వెంటనే రైతుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి వారి పంట నష్ట వివరాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సరైన సమయంలో పంట నష్టపరిహారంఅందేలాచూడాలనిఆయన కోరారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ పీలేరు చేయడమే నా ధ్యేయం...



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణ పంచాయతీని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా స్వచ్ఛ పీలేరుగా చేయుట నా ధ్యేయం అని ప్రతి దినం తాను ఉదయం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పర్యవేక్షిస్తున్నానని సర్పంచ్ జీనత్ షఫీ తెలిపారు. మంగళవారం ఉదయం ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు ప్లాస్టిక్ కవర్లు వినియోగంపై పూర్తి నిషేధం విధించామని వీటి వినియోగం అనారోగ్యానికి దారితీస్తాయని, పర్యావరణాన్ని కూడా కలుషితం చేస్తాయని గృహ యజమానులకు హోటల్ యజమానులకు ప్రతి దినం మైకు ద్వారా తెలియజేస్తున్నామని. మురికి కాలువల లో మురికి నీరు నిలవకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంకా అవసరమైన వీధులలో మురికి నీటి కాలువలను నిర్మిస్తామని దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ల ద్వారా పొగ పెడుతున్నామని వచ్చే వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా చూస్తామని ఎంపీ మిథున్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో ఆర్వోప్లాంట్లను నిర్మించి తాగునీటి సరఫరా చేస్తామని పంచాయతీ పరిధిలో బావులను మరమ్మతులు చేసి త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలోపంచాయితీఇన్చార్జికార్యదర్శిరెడ్డిప్రసాద్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాజీ సర్పంచ్ హుమాయున్, వార్డు సభ్యుడు హబీబ్, వైసీపీ యువనాయకులుజావిద్,లక్ష్మీపురంసురేష్, ఎలక్ట్రీషన్ ముబారక్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**– ద్వితీయ బహుమతి కైవసం**



**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,మదనపల్లె కళాశాల సివిల్ విభాగంలో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న టి.ప్రణతి,ఎస్.దీపికాలు ప్రొద్దుటూరులోని సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచి రెండవ బహుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయనమాట్లాడుతూటెక్నొహోలిక్ 2కె 23లో భాగంగా నిర్వహించిన పోటీలలో పేపర్ప్రెసెంటేషన్కాంపిటిషనులోఈప్రతిభకనబరిచినట్లు ఆయన అన్నారు. ప్రతిభ కనపరచి గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,విభాగాధిపతి డాక్టర్దీపాంకంరాయ్,అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# తుపాను కారణంగా కూలిన ఇల్లు, మూడు లక్షలు ఆస్తి నష్టం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని మీచోంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు అంకమ్మ నగర్లోని నాగినేని రెడ్డెమ్మ ఇల్లు కూలిపోయింది. ఇల్లు అద్దెకు తీసుకున్న సుబ్బారావు ప్లాస్టిక్ సామగ్రి సుమారు 3 లక్షల రూపాయల వరకు దెబ్బతిన్నాయి. మంగళవారం ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, ఎంపీటీసీ పుష్పలత వెంటనే స్పందించి అధికారులకు సమాచారం అందించారు. వీఆర్వో పరిశీలించి ఉన్నతాధిరులకు సమాచారం తెలియజేసారు. ప్రభుత్వం నుంచి సహాయం అందజేయదురని ఎదురుచూస్తున్నారు.



# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందజేస్తాం

**కడప ఆర్డీఓ మధుసూదన్**



**సిద్దవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండలంలోని భాకరాపేట, పెద్దపల్లి, మందపల్లి, శాఖరాజుపల్లి తదితర గ్రామాల్లో మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతుల పంట పొలాలను మంగళవారం కడప ఆర్డివో మధుసూదన్ పరశీలించారు. నష్టపోయిన పంట వివరాలను ఆర్డీఓ రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రెవిన్యూ శాఖ అధికారులుపర్యటిస్తారనిపంటలు దెబ్బతిన్న రైతులు వారికి వివరాలు అందజేయాలన్నారు. వారికి అందించిన వివరాల ఆధారంగా నివేదికను తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే జిల్లాలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారన్నారు. వర్షం కన్నా చలి గాలులు ఎక్కువగా వీస్తున్నాయని, ప్రజలు ఇళ్లలోనేఉండాలనిసూచించారు. ఈ కార్యక్రమం లో వల్లూరు తహసీల్దార్ శంకర్రావు, పెద్దపల్లి వీఆర్వో నాని, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# అధైర్య పడకండి అండగామేముంటాం

**అరటి తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో చుట్టు ప్రక్కల మీచోంగ్తుఫాన్కారణంగా,ఓబులవారిపల్లి,వైకోట, కోడూరు, అనంత రాజుపేట, నారాయణ రాజు పోడు, సూరపురాజు పల్లె,ఓబనపల్లి లో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు, గాలుల వల్ల దెబ్బ తిన్న అరటి,బొప్పాయ,మామిడి,చెట్లను, పరిశీలించిన వెంటనే పంట నష్టంపై నివేదికను తయారు చేసి సంబంధించిన అధికారులకు, అందజేసి వీలై నంత త్వరగా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ,అన్నమయ్య జిల్లా కలెక్టర్గిరిషనిప్రభుత్వవిప్శాసనసభ్యులు కోరముట్ల శ్రీని వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి , అన్నమయ్య జిల్లావ్యవసాయసలహామండల చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,స్టేట్ఎగ్జిక్యూటివ్మెంబర్ముప్పాళ్ళహేమనవర్మ,మార్కెట్ యార్డు చైర్మన్ముద్దులూరిసుబ్బ రామరాజు, ఓబుల వారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్రెడ్డి,జిల్లాటూరిజండైరెక్టర్సుధాకర్రాజు,తహసిల్దార్ రామ్మోహన్, పుల్లారెడ్డి, ఎంపీడీవో విజయరావు,రఘు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# తుఫాన్ దాటికి కుదేలైనా కలసపాడు మండలంలో రైతులు

**వేల ఎకరాలు చేతి కొచ్చిన పంట వర్షా అర్పణం**





**కలసపాడు మేజర్న్యూస్ :** మండలంలోని రైతులు వ్యవసాయంపై ఆధారపడి వ్యయ ప్రయాసలతో పగలనక రాత్రి అనక ఆరుగాలం కష్టపడ్డ ఫలితం దక్కలేదంటూ ఎగువ రామాపురం మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు వాపోయారు. గత రెండు రోజులుగా వాతావరణం లో మార్పులు వచ్చి తుఫాన్ గా మారినందువల్ల రైతులు సాగు చేసిన మొక్కజొన్నపంట.. మిరప పంట, , పొగాకు , మినుము , పసుపు , వరి. మండలంలో భారీగా నష్టం వాటిల్లిందని చేతికొచ్చిన పంట తుఫాన్ పుణ్యమా అంటూ రైతన్న జీవితాల్లో ఆందోళన రేకెత్తించిందని రైతులు ఆపోయారు ఒక్కో ఎకరాకు లక్షలాది రూపాయల ఖర్చు చేసి రాత్రనకా పగలనకా ఆరుగాలం కష్టించిన ప్రకృతి మా జీవితాల్లో నిరాశ నింపిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పంట పొలాలను పోషించుకున్నామని , మా జీవితాల్లో తుఫాన్ రూపంలో కష్టాలు, నష్టాలు బాధలు ఆవేదనలతో మా పేద బ్రతుకుల్లో తుఫాన్ అలజడి రేపిందని, లక్షలాది రూపాయలు ఖర్చుచేసిన చిల్లిగవ్వ కూడా సంపాదించుకో లేక పోయా మంటూ స్థానిక రైతులు వాపోయ్యారు. ప్రభుత్వ అధికారులు తమ పొలాలను సందర్శించి జరిగిన అంతలా పంట నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని మండల రైతులు ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను కోరారు.





# మానవతా దృక్పథంతో ఎస్ఎంఎస్ కంపెనీ సేవలు

### కార్మికులను కంటికి రెప్పల కాపాడుకుంటాం - ఎస్ఎంఎస్ సీఈఓ ఖలీల్ సొదాగర్

**వేముల మేజర్‌న్యూస్ :** ఎస్ఎంఎస్ కంపెనీ కార్మికులను కంటికి రెప్పల కాపాడుకుంటూనే మానవత దృక్పథంతో అనేక సహాయ సహకారాలను అందిస్తూ వారి భవిష్యత్తు భరోసా కు చేయూతను అందించడంలో ఎస్ఎంఎస్ కంపెనీ ముందుంటుందని ఎస్ఎంఎస్ సీఈవో ఖలీల్ సౌధాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై పత్రికాముఖంగా తెలియజేస్తూ సామాజిక సేవ లక్ష్యంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా యురేనియం ప్రభావిత ప్రాంతాలలో అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు ఎస్ఎంఎస్ కంపెనీ సిబ్బంది కష్టనష్టాలను యాజమాన్య భావంతో కాకుండా మానవతా దృక్పథంతో ఆదుకోవడం జరుగుతుందని, వాటిలో భాగంగానే యురేనియం ప్రభావిత ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యాల కల్పనకు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, మహిళలకు కుట్టు



మృతి చెందిన వ్యక్తి రామాంజనేయులు



మృతుని భార్య విజయలక్ష్మి

మిషన్ల పంపిణీ, అదేవిధంగా కంపెనీ పరిసర ప్రాంతాలలో కాకుండా వెలుపల జరిగినటువంటి సంఘటనల ను పరిగణలోకి తీసుకుని ఆదుకోవడం జరుగుతుందని, వాటిలో భాగమే ఇటీవల ఎస్ఎంఎస్ కార్మిక సోదరుడు అయినటువంటి రామాంజనేయులు ప్రమాదవ శాత్తు సింహాద్రిపురం మండలంలోని కసునూరు వద్ద నీటి కుంటలో పడి అకాల మరణం పొందగా వారి కుటుంబానికి ఆదుకునే చర్యలలో భాగంగా మృతుని భార్య అయినటువంటి విజయలక్ష్మి కి ఎస్ఎంఎస్ కంపెనీలో ఉద్యోగం పొందుటకు అవసరమైనటువంటి కంప్యూటర్ పరిజ్ఞానం అందించి మరి ఎస్ఎంఎస్ కంపెనీ విధులలోకి తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా వారి కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా ఐదు లక్షల రూపాయల మొత్తాన్ని బాధితుడి కుటుంబానికి నేరుగా వారి అకౌంట్ ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనప్పటికీ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు మేము ఉన్నాము అంటూ ఎల్లవేళలా కార్మికులకు భరోసా కల్పిస్తున్నది ఎస్ఎంఎస్ కంపెనీ ఏ అన్నది సత్యం అని ఖలీల్ సౌధాగర్ పేర్కొన్నారు .

# ఆశాడే కార్యక్రమం



### పిండ లింగ నిర్ధారణ పరీక్షల వ్యతిరేక చట్టం మీద అవగాహన

**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందల డివిజన్ పులివెందల లోని బాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఆషాడే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఆశాలకి పిసిపిఎన్‌డిటి చట్టము అనగా గర్భస్థపూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ



పరీక్షల వ్యతిరేక చట్టం మీద అవగాహన కార్యక్రమంజరిగినది,ఈ కార్యక్ర మంలో రమణమ్మ డిప్యూటీ డెమో మాట్లాడుతూ మనమంతా ప్రజలకి ఈ చట్టం గూర్చి అవగాహన కల్పించాలని ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరిగిన ఎడల వారి యెడల చట్టం కఠినంగా శిక్షిస్తుంది తెలిపారు .మన జిల్లాలో ఆడ శిశువుల సంఖ్య పెరగాలంటే పిసిపిఎన్‌డిటిచట్టాన్నిగురించి అందరికీ వివరించాలని అలా లింగ నిర్ధారణ చేసుకొని ఆడపిల్ల అని తెలిసిన యెడల అబార్షన్ చేయించుకున్న వారిని చెప్పిన వారిని మొదటిసారి చెప్పిన ఎడల పదివేల జరినామా, మూడు సంవత్సరాల జైలు, రెండవ సారి తెలిపిన యెడల 50 వేల జరినామా ఐదు సంవత్సరాల జైలు చెప్పిన వారి సర్టిఫికెట్ రద్దు చేయడం ఆ సెంటర్స్ ని మూసి వేయడం జరుగుతుందన్నారు ,మరియు మన ఆరోగ్య శాఖలో మనం అందిస్తున్న అన్ని సేవలు గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం మీద ప్రజలకి వివరించాలని కోరారు.ఈసమావేశంలోసతీష్‌కుమార్ ఎంపిహెచ్ ఈఓ, సిద్దయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్, ఐసిటిసి వెంకట సుబ్బయ్య, లెప్రసీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు

## వివేకానంద సేవాశ్రమంలో మానవత్వాన్ని చాటుకున్న గంగన్నపల్లి సర్పంచ్ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం గంగనపల్లి గ్రామం మాజీ సర్పంచి క్రీస్తు శేషులు బసిరెడ్డి సుబ్బారెడ్డి ధర్మపత్ని క్రీస్తు శేషులుబసిరెడ్డిఅంకమ్మ21వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుమారుడు ప్రస్తుత సర్పంచి బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన ధర్మపత్ని నాగమణి ఆయన సోదరీ ప్రభావతి ముగ్గురు కలిసికాశి నాయన మండలము ఓబులాపురం ఏటి వద్ద ఉన్నటువంటివివేకానంద సేవాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు తల్లిదండ్రుల వర్ధంతి కార్యక్రమంలోఆశ్రమంలోని వృద్ధులకు అనాథలకు అన్నదానం చేయడం వారి కడుపు నింపడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు మరి అదే విధంగా



ప్రతి సంవత్సరము తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థము తనతండ్రిసుబ్బారెడ్డి పేరు మీద తన తల్లి అంకమ్మ పేరు మీద జీవితకాలము అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు అదేవిధంగా సమాజంలోఅంతరించిపోతున్నమానవతా విలువల గురించి తల్లిదండ్రుల గొప్పతనాన్ని గురించి సమాజానికియువతకుకూడా గొప్ప సందేశాన్ని అందించారని చెప్పవచ్చు అంతేకాకుండా ఆయన ఎప్పుడూ కూడా మానవత సేవకు శ్రమిస్తానని వృద్ధులకుఅనాధలకుఉచితంగావస్త్రాలు మందులు కూడా పంపిణీ చేస్తానని వాగ్దానం చేశారు మరొక్కసారివారియొక్కమానవత్వాన్ని తెలియజేశారు. బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరి అయినా కల్లూరి ప్రభావతి అనాధాశ్రమంలోని వృద్ధులకు అనాధలకుమంచిమెరుగైనటువంటి వైద్య శిబిరాలనుకచ్చితంగాఏర్పాటు చేస్తానని మానసికంగా ఎంతో ఉత్సాహంగా సుఖంగా ఉండాలని వాటి ఏర్పాట్లు కూడా చేస్తామని హృదయపూర్వకంగా సభాముఖంగా తెలియజేశారు తెలియజేశారు

## మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలకు పలు సలహాలు సూచించిన ఎస్సై నాగ మురళి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ఏపిని వణికిస్తున్న మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలసపాడు ఎస్సై నాగ మురళి మండల ప్రజలకు పలు సలహాలు సూచనలు తెలిపారు. ప్రజలు తుఫాన్ ప్రభావానికి గురికాకుండా పలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని లోత్తటు ప్రాంతాలకు, వాగులు,, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. రైతులు పంట పొలాల వద్దకు వెళ్ళినప్పుడు పొలాల వద్ద ఉండే నీటి మోటారు, కరెంట్ పోల్స్ వంటి వాటితో జాగ్రత్త వహించాలని తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ దాటికి పెద్ద ఎత్తులో గాలులు వీస్తున్నాయని చెట్ల కింద, పాత పూరి గుడిసెల కింద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సరైన వసతి లేని వారు స్థానికంగా ఉండే తూఫాన్ షెల్టర్ లు,గుడి, చర్చ్, మసీద్ వంటివాటినితాత్కాలికంగాఉంపయోగించు కోవాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణం చేయాలని, అటువంటి పరిస్థితి ఎదురైనచో అతి తక్కువ వేగంతో వాహనాలను నడపాలని సూచించారు. చిన్న పిల్లలనుగమనిస్తూఉండాలని బయటకి వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు.. నిత్యావసర సరుకులు కూడా ముందుగానే తెచ్చిపెట్టుకోవాలని అన్నారు. ప్రజలకు తుఫాన్ దాటికి ఆరోగ్య పరంగా ఏమైన సమస్యలు ఎదురైనచో బైక్ లు, ఆటో లు వంటి




వాటినిఉపయోగించక108వాహనాలను సంప్రదించాలనిసూచించారు. అలానే మ పోలీస్ డిపార్ట్మెంట్ నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉంటామని,, అవసరమైన పరిస్థితుల్లో తప్పక సంప్రదించాలని కలసపాడు ఎస్సై నాగ మురళి అన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని జగనన్న కాలనీ నందు జగనన్న గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంగళవారం వేంపల్లి రోడ్డు లోని సచివాలయంలో సిబ్బంది వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంఆయన తెలిపారు. జగనన్న కాలనీ నందు అర్హులైన ప్రతి లబ్ధిదా రుడు గృహ నిర్మాణం పూర్తిచేసేలా ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ రామకృష్ణ, నోడల్అధికారిదాశరధి ఐదవ సచివాలయ సిబ్బందివాలంటీర్లు పాల్గొన్నారు.

## లక్కీ డిప్ ద్వారా ముగ్గురికి బహుమతులు

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ పులివెందుల డిపో పులివెందుల - కడప పల్లెవెలుగు సర్వసులు లో ప్రయాణం చేసి 16.11.23 -30.11.23 రోజులకు గాను లక్కీ డ్రా ద్వారా వచ్చిన ముగ్గురు ఏ. చంద్రమోహన్ -పులివెందుల, సి. పద్మావతి -కొత్తపల్లి, ఆర్. చంద్ర -పులివెందుల. డిప్యూటీ సిమ్ఇ భాస్కర్, ఇంచార్జ్ డి మ్ గోవర్ధన్ రెడ్డి, ఎస్‌టిఐ కుళ్లాయప్ప వారికి బహుమతులు ఇచ్చి వారిని అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సుఖమ యమని ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆదరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు



## నేడు కులగణన రౌండ్ టేబుల్ సమావేశం...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఎంపిడిఓ కార్యాలయంలో నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కులగణన రౌండ్ టేబుల్ సమావేశం ఎంపీడీవో మరియు ఎమ్మార్వో అధ్యక్షతన సమావేశం ఉదయం11 గం "లకు నిర్వహించబడుతుందని, సదరు సమావేశానికిమండలప్రజాపరిషత్అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు , సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు అన్ని కుల సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ,వెల్ఫేర్ అసిస్టెంట్స్, కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో అశ్విని విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## మిచౌంగ్ తుఫాను విషయంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### అర్బన్ సి.ఐ రాజు

**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** జిల్లా యస్.పి సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు, మిచౌంగ్ తుపాను దృష్టిలో వుంచుకొని, పులివెందుల మండలములోని నీటి ప్రవాహ ప్రాంతాలను అర్బన్ సి.ఐ రాజు పరిశీలించారు.ఈ సందర్భంగాసి.ఐరాజు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని పలు సూచనలు చేశారు.అత్యవసరమైతేతప్పప్రయాణాలను,ఇతరపనులను రద్దు చేసుకోవాలని కోరారు.విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ప్రవహించుటకు వీలుండే ఎటువంటి వస్తువులను ముట్టుకోవద్దని, పాత మిద్దెలలో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. పులివెందుల పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఏదైనా సమస్య తలెత్తినా సిఐ సెల్ నెం. 91121100544, యస్.ఐసెల్‌నెం.9121100546,9121100547లకు కాల్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు మంగళవారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు బి.సుభద్ర అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుభద్ర మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1985,డిసెంబరు 17న చేసిన తీర్మానం ద్వారా డిసెంబర్ 5వ తేదీన ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ వాలంటీర్ డే ఫర్ ఎకనామికల్,సోషల్ డెవలప్మెంటును పాటించాల్సిందిగా వివిధ ప్రభుత్వాలకు పిలు పుచ్చిందనీ, అందులో భాగంగా వెలుగు సంస్థ నందు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే స్వచ్ఛంద సేవకులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజసేవలపై దృష్టి పెట్టి పేదరికం,ఆకలి,రుగ్మతలు, నిరక్షరాస్యత, మహిళల పట్ల వివక్ష వంటి సమస్యలను ఎదుర్కోవడంలో ముందుంటారని తెలిపారు. అనంతరం ఫేస్ సంస్థ అధ్యక్షులు యస్.రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన యువత అందరూ ఇటువంటి సమాజ సేవా కార్యమాల్లో ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. తర్వాత వివిధ సంస్థలు స్వచ్ఛంధ సేవకులు వారి యొక్క సేవలనుగూర్చి తెలియజేశారు. స్వచ్ఛంద సేవకులు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి స్వచ్ఛంద సేవకులు సుభద్ర,ఫోర్డ్ లలితమ్మ,వి.ఎస్.రెడ్డి తదితరుల చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ,గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు బండపల్లి సుభద్ర,రీడో సంస్థ – ఈశ్వరయ్య,ఫేస్ సంస్థ – వి.యస్.రెడ్డి,చైతన్య సర్వీస్ సొసైటీ – ఎంపీ ఆనందన్, సుబ్రమణ్యం, పియర్స్ సంస్థ – పసల చంద్రశేఖర్,కంప్యూటర్ మోహన్,వివేకానంద ఆశయం ఫౌండేషన్ – ఇంద్రకుమార్,భారతి,మమత,సుచిత్ర,దేవంద్ర,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 5 "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" పురస్కరించుకొనిమైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని మహాత్మా గాంధీ నిరాశ్రయుల వసతి గృహమునందునియోజకవర్గ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గత 25 సంవత్సరాల గా"హెల్త్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్" సొసైటీ స్థాపించి అనేక రకాల సమాజ హిత సేవా మరియు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న "పెరుగు కృష్ణ యాదవ్" ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పెరువు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సమాజ హిత సేవ మరియు సామాజిక కార్యక్రమాలు కలిసికట్టుగా, ఐక్యమత్యంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దాదం శివశంకర్, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకట శివ,వేములూరు మాల కొండయ్య ఆచారి, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, కిన్నెర ప్రసన్నకుమార్, పాపను రాజశేఖర్, సయ్యద్ యాసిన్ లు పాల్గొన్నారు.





**మే ఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్చంధ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగులో గత 5 సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేస్తున్న అహమ్మద్ హుస్సేన్ అనే సేవా తత్పరుడుని ఈ సందర్భంగాఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలోచైర్మన్ లక్ష్మణ్ రావు, శివసాయినాథ్, భార్గవ్ సాయి, శుభన్, రాజశేఖర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

# బొందలకుంటలో అట్టహాసంగా ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమం



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మండలం లోని బొందలకుంట ఆర్బికే లో ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత దేశములోని భారత పౌరులుగా మట్టిని కాపాడుకొని బంగారు మట్టిని భావి పౌరులకు పంచాలని కోరారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి చోట ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమము జరుపుకుంటారు అని తెలిపారు. నిజముగా రాబోయే కాలములో వ్యవసాయము చేసే యువ రైతాంగానికి నేల ను సంరక్షించి,సారవంతంగల బంగారు మట్టిని అందరూ పంచి ఇవ్వాలని కోరారు. ఈ రోజు ప్రతి ఒక్కరు తమ వ్యవసాయ భూముల్లో అనేక రకాల రసాయనిక ఎరువులు వాడి అలాగే క్రిమి సంహారక పురుగుమందులు పిచికారిచేయడంవల్లనేల మొత్తం నిస్సారవంతముగా తయారు అయి దిగుబడులు పూర్తిగా తగ్గిపోయిఅంతిమంగారైతుకు నష్టాలు వస్తున్నాయి అనితెలిపారు. ఇటువంటి తరుణంలో ప్రతి పౌరుడు మనము నివసిస్తున్న ప్రదేశం లో ఉన్న మట్టిని కాపాడి,సంరక్షించి రాబోయే యువ తరానికి నాణ్యమైన, మంచి సారవంతం నేలను ఆస్తిగా పంచి ఇవ్వాలని రైతులకు తెలిపారు. ఇందుకు క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు మొదలుకొని అంతిమంగా ఉన్నతాధికారులు వరకు కూడా రైతులు మంచి నేలను సంరక్షించే విధముగా సలహాలు,సూచనలు అందించి వారిని తీర్చి దిద్దాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ పుట్టి నరోజు వేడుకలు ఏ విధముగా జరుపుకుంటారో అదే విధముగా తమ జీవన మనుగడను కాపాడే నేల తల్లి దినోత్సవం ను కూడా ఆ విధముగా జరుపుకోవాలనితెలిపారు. మంచి నేలను కాపాడుకోవాలంటే రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచి,పచ్చి రొట్టె పైరుల వాడకం ను పెంచి,పశువుల ఎరువు వాడే దిశగా రైతులను తీర్చి దిద్దాలని కోరారు. ప్రతీ ఒక్కరు నేల తల్లిని కాపాడుకోకపోతే భవిష్యత్తు లో మానవ మనుగడకె కష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట రామిరెడ్డి, రామ సుధ,రామ భూపాలుడు, వెంకట రమణ ,ప్రశాంత్ , పకృతి వ్యవసాయ సిబ్బంది,వెంకట లక్ష్మి,శ్రీనివాస రెడ్డి, ఆర్బికే సిబ్బంది,పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం

– హాజరైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ షేక్ మస్తాన్ వలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హృదయాలను కలిపే జాతీయ భాష ఉర్దూ అని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం స్థానిక బడే మకాన్ దర్గా ఉరుసు ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా దేశ నలుమూలల నుంచి వచ్చిన కవులు పాల్గొని మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ జీవితంపై నాత్ కవితా గానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ భాష మాధుర్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ఎస్.ఏ.కరీముల్లా,ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీంలు మాట్లాడుతూ ఉర్దూ భాష మన దేశంలో పుట్టి పెరిగిన జాతీయ భాష అన్నారు. ఈ భాషలో నిర్వహించే కవి సమ్మేళనాలతోజాతీయ సమైక్యత,మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు. అనంతరం దేశ నలమూలల నుంచి హాజర్కెన ఉర్దూ కవులు కవితా గానం చేశారు. ఈ సందర్భంగా కవులు డాక్టర్ ఎస్.కె. బాషా,పఠాన్ మహమ్మద్ ఖాన్,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాను ఘనంగా సత్కరించారు. ఇందులోకవిసమ్మేళనకన్వీనర్ పఠాన్ మహమ్మద్ఖాన్నాత్అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. కార్యదర్శి ఖమర్ అమీని,దర్గా ముతవల్లిమకాన్దార్సయ్యద్హాషీంలు పాల్గొన్నారు.

# కులగణన పకడ్బందీగా చేపట్టాలి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** కులగణన పకడ్బందీగా చేపట్టాలని చెన్నూరు ఎంపీపీ సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం చెన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలోకులగణనపై సర్పంచులు ఎంపీటీసీలకు,సంక్షేమ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొనిమాట్లాడుతూ అవగాహన కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను వాలంటీర్లకు తెలిపి అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని అన్ని సచివాలయాలలో డిసెంబర్ 9వ తేదీ నుండి 18వతేదీవరకు8సంవత్సరములపైబడినవారందరికి నిర్వహించాల్సిన కుల గణన సర్వేపై స్థానిక ప్రజాప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, సంక్షేమ సహాయకులను సమన్వయ పరచుకొని కుల గణన సర్వేపై గ్రామా లలో ముందుగాప్రచారంచేసిప్రజలకు అవగాహన కల్పించి సచివాలయ సిబ్బంది సర్వేచేయవలసినకుటుంబాలకుముందస్తుగా సమాచారాన్ని అందించి సర్వే పూర్తిచేయుటలోసచివాలయసిబ్బందివాలంటీర్లకుపూర్తిసహాయ సహకా రాలు ఇవ్వాలనిప్రజాప్రతినిధులనుకోరారు. కులగణనసర్వే ముఖ్య ఉద్దేశము పథకాల మంజూరికేకానీఎటువంటిసర్టిఫికెట్లజారీకి కాదన్నారు. కులగణన సర్వే కేవలం కులవివరములుతెలుసుకొనుటకుమాత్రమే సర్వే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

## చలిమామిడిలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలం గట్టు పంచాయతీ చలిమామిడిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని చలిమామిడి, బలసరపెంట, బురుజుపల్లి లో యూనిట్ ఇంఛార్జి మొటుకు శివ, క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఆలేటిపల్లి శ్రీనాథ్, ఐటిడీపీ రాధాకృష్ణ, పద్మనాభం, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పీజీ వెంకటరమణ రెడ్డి, శంకర, శ్రీనివాసులు నాయుడు, రవనమ్మ, లక్ష్మీదేవి, గంగులమ్మ, అనూష, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వ్యాపారస్తులకు అండగా ఉంటాను

రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్తఅతికారిదినేష్

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట కూరగాయల మార్కెట్ లో పర్యటించిన రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త దినేష్ మార్కెట్ వ్యాపారస్తులు ప్రజలతో మాట్లాడి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వర్షపు నీరు చేరి మార్కెట్ మొత్తం బుర్ధమయం అయ్యి మార్కెట్లో సరైన డంపింగ్ యార్డ్ లేనందువలన కుళ్ళిపోయిన కూరగాయలు చెత్తాచెదారం వలన కలిగే దుర్వాసన రావడంతో అనారోగ్యానికి గురవుతున్న మార్కెట్ వ్యాపారస్తులు మరియు స్థానిక నివాసితులు ఈ విషయాలన్నీ ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన వారికి అండగా ఉంటామని ఈ సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ప్రతి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమం లో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు



## మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని బి. కొత్తకోటలో ఈ నెల 9న జరిగే మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కోరారు.తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం, నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్, పిలుపు మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో మంగళవారం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో శనివారం జరగబోవు ఆత్మీయ సన్నాహక సమావేశం బి.కొత్తకోట పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో ఉన్న ముస్లిం, మైనార్టీ ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీల ముస్లిం, మైనార్టీ నాయకులు తప్పకుండా ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ముస్థాక్ అహ్మద్, మాజీ మైనారిటీఅధ్యక్షులుఅమీర్‌బాబు, రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, నూర్‌బాషా,సంఘంషేక్ షావలి హాజరవుతాన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, తంబళ్లపల్లె నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజ్అలి ఖాన్, రాజంపేట పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు హుస్సేన్ ఖాన్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎండీ మస్తాన్, తంబళ్లపల్లె మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మస్తాన్, మాజీ ఉప సర్పంచ్ సమీవుల్లా, ఎల్ ఐ షఫీ, షేక్ షఫీ, మొమిన్ పీర్, ఫాజిల్, అబ్దుల్, అజీజ్, నూర్ అహ్మద్, మస్తాన్ వలీ, జన సేన మండల ఉపాధ్యక్షుడు ఖలీల్, పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## వర్షానికి దెబ్బతిన్న వరి పంట

### పరిశీలించిన హార్టికల్చర్ చైర్మన్, జెడి..

**వల్లూరు మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను హార్టికల్చర్ అడ్వైజరి చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. మంగళవారం కొట్లూరు గ్రామంలోని వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంట వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మండలంలో 186 ఎకరాల వరకు వరి పంట దెబ్బతినిందని కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల సాయి జ్యోతి తెలిపారు..



## ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమం

### భోజనం ప్యాకెట్లు అందించిన సునీల్ రెడ్డి

**కమలాపురం మేజర్ న్యూస్:** మిత్రుడు పారిశ్రామికవేత్త ఘంటా రామారావు జన్మదినం సందర్భంగా ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని కమలాపురం మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ రెడ్డి అన్నారు, మంగళవారం పట్టణంలోని యానాది కాలనీలో 100 మందికి భోజనం ప్యాకెట్లను అందజేశారు, ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ తన మిత్రుడు సేవాభావం కలిగిన వ్యక్తిని ఆయన జన్మదినం రోజున ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాను అన్నారు, పదిమందికి అన్నదానం చేయడంలో ఉన్న సంతృప్తి మరొకటి లేదన్నారు, ఈ కార్యక్రమంలో కిట్టు, రత్నరాజు, బుజ్జి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..




## ఎమ్మెల్యే రాచమల్లును కలిసిన దూదేకుల సంఘం నాయకులు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డిని మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో దూదేకుల సంఘం నాయకులు కలిసి ఆంధ్ర కేసరి రోడ్డులో ఉన్న దూదేకుల సంఘం మసీదు కబరస్తాన్ అభివృద్ధిగురించి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితోచర్చించారు.ఎమ్మెల్యే రాచమల్లు సానుకూలంగా స్పందించి అన్నివిధాల అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించి అన్ని విధాల అభివృద్ధికిసహకరించాలని తెరపడం జరిగింది. రాష్ట్ర దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవసలహాదారులు పగడాల ఓబులేసు, మసీదు కమిటీఅధ్యక్షులు చెరుకూరి జనాభానాగూర్ సార్ దూదేకులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాలదస్తగిరి దూదేకుల సంఘంనాయకులు రిటైర్డ్ ఆర్ అండ్‌బిదస్తగిరికల్లూరుమహమ్మద్‌రఫీయువనాయకులుజనాభాకిరణ్ జూటూరు దస్తగిరి ,అల్యూమినియం దస్తగిరి గూడూరు కమల్ భాష పి మౌలాలి హుస్సేన్ భాష రజాక్, వాటర్ ప్లాంట్ సుభాన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## శ్రీరామ పాద పూజా అక్షింతలు గ్రామాలకు పంపిణీ

### – ఆకట్టుకున్న సిఎస్ పల్లె మహిళల కోలాటం


కోలాటం వేస్తున్న మహిళలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన గూడూరు నుండి మండలంలోని అన్ని గ్రామాలకు శ్రీరాముల ఆదా వద్ద పూజ చేసిన గ్రామాలకు పంపిణీ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని రామాలయం వద్ద,ఉత్తరప్రదేశ్ లోని ఆయోధ్య రామజన్మభూమి లో నిర్మిస్తున్న రామమందిరానికి సంబంధించి శ్రీరామమల వారి పాదపూజ అక్షింతలు వైయస్సార్ కడపజిల్లా దువ్వూరు మండల కేంద్రానికి చెరుకున్నాయి. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మెదట ప్రొద్దుటూరు శాఖకు చెరుకున్న అనంతరం అక్కడ నుండి దువ్వూరు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ తలంబ్రాలను చేర్చారు. అనంతరం డిసెంబర్ 5వ తారీఖు న దువ్వూరు మండలం లోని ప్రతి గ్రామంలోని శ్రీరామ భక్తుల ఇంటికి ఈ అక్షింతలను పంచనున్నారు. అందరూ భాగంగా మండలంలోని పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన మూడు జతల మహిళల కోలాటాలు, బుకాయిపల్లె దువ్వూరు మహిళల కోలాటాలు వేసుకుంటూ గ్రామాలకు శ్రీరామ పాద పూజ తలంబ్రాలను తీసుకెళ్లారు. చిన్న సింగన పల్లె మహిళల కోలాటం బాగా ఆకర్షించాయి. మండలంలోని అన్ని గ్రామాల పెద్దలు వచ్చి తలంబ్రాలు తీసుకెళ్లారు.


తలంబ్రాలు తీసుకెళుతున్న గ్రామస్తులు

## పెద్దశెట్టిపల్లె పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం అందించాలంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు ఎస్ శేఖర్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలని కార్యక్రమం మంగళవారం పొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లె 2పరిధిలోని జరిగిన కార్యక్రమం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్ ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జయరాం రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరసింహపురంఅంజి,వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారధులు ప్రజలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామి ఆలయంలో అనఘాష్టమి ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక శివాలయం వీధిలోని శ్రీ విశ్వంభర దత్తాత్రేయస్వామి ఆలయంలో మంగళవారం అనఘాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున దత్తాత్రేయస్వామికి మూలవిరాట్టు కు, దత్తాత్రేయస్వామి అనఘాదేవిల ఉత్సవ మూర్తులకు విశేషఅభిషేకాలు,అర్చనలు చేసి ప్రత్యేకంగా నూతన వస్త్రాలతో, పూలతో అలంకరించారు.మధ్యాహ్నంభక్తులకుఅన్నప్రసాద వినియోగం జరిగింది.

# ఉర్లగడ్డ పోడులో తుపానుకు పడిపోయిన అరటి పంటను పరిశీలించిన తర్వాత అరటి రైతులను వెంటనే ముఖ్యమంత్రి ఆదుకోవాలి

పంతగాని నరసింహ ప్రసాద్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల అరటి పంటలను భారీ ఎత్తున నష్ట పోయిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ గ్రామీణ ప్రాంతాలైన రాఘవరాజపురం ఉర్లగడ్డ పోడు గ్రామాలలోని పడి పోయిన అరటి పంటలను, బొప్పాయి పంటలను పరిశీలించారు.అకాల వర్షానికి పూర్తి స్థాయిలో అరటి రైతులను నడ్డిని విరిచినట్లు అయి పోయిందని లక్షలాది రూపాయలు వెచ్చించి అరటిపండు సాగు చేసుకున్న రైతులకు ధీన పరిస్థితి ఎదురేందని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతు ప్రభుత్వం అంటున్న ముఖ్యమంత్రి వెంటనే ఆదుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు ఇన్పుట్ సబ్సిడీని తొందరగా ఇవ్వాలనిఅన్నారు.ఈకార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొక్కసం సునీల్, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, హరి తది తరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నేలల దినోత్సవం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ '5' వతేది మైదుకూరు నియోజకవర్గం లోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం లో సమావేశం జరిగింది. ప్రపంచ నెల దినోత్సవ సందర్భంగా సమావేశమై పలు విషయాలు విషయాలు మాట్లాడుకోవడం జరిగింది. డాక్టర్ బాలకృష్ణ కోఆర్డినేటర్,బి.పి.ప్రతాప్ రెడ్డి,జి.రాజ మోహన్ రెడ్డి,బాలనరసింహరెడ్డి , తిప్పిరెడ్డిపల్లే సర్పంచ్ బండి నాగేంద్ర, గ్రోమోర్ లింగారెడ్డి కెవికె శాస్త్రవేత్తలు ఫిరోజ్ హుస్సేన్, కాంతి శ్రీ, లావణ్య లతోపాటు రైతులు అనంతరాజుపెట విద్యార్థులు పాల్గొన్నారు.




# అసోసియేషన్ల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఊరుకోం

వలసపల్లి గ్రామపంచాయతీ ప్రజలు స్పష్టం- పంచాయతీలో ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యం - వైకాపా యువనాయకులు జి.నాగరాజ రెడ్డి ఆరోపణ



**మదనపల్లె క్రైమ్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం,వలసపల్లె పంచాయతీ సర్వేనంబర్-711లో ఉన్న 4.13 ఎకరాల ప్రభుత్వ భూమిని మదనపల్లె లారీ అసోసియేషన్ పేరుతో ఆక్రమించిన విషయం తెలిసిందే.ఈనేపథ్యంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా అధికారులతో మాట్లాడిఆ స్థలాన్ని లారీ పార్కింగ్ కోసం మంజూరు చేయించినట్లు అసోసియేషన్ సభ్యులు ఇటీవల స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రకటించారు.దాంతో వలసపల్లె వైసీపీ నేత నాగరాజరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం స్టే విధించింది. దీంతో లారీ అసోసియేషన్ సభ్యులు,వలసపల్లె గ్రామస్తుల మధ్య వివాదం నడుస్తోంది.కాగా ఇరువర్గాల ఆరోపణలతో వివాదం ముదిరింది. ఇదిలావుండగా సోమవారం వలసపల్లె గ్రామంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అసోసియేషన్ల పేరుతో పంచాయతీలోకి ప్రవేశించి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. నవోదయ,కేంద్ర విద్యాలయాలు,ఆటోనగర్ ఏర్పాటుతో పంచాయతీ అభివృద్ధి చెందుతోంద న్నారు.పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ భవనాలు,స్కూళ్ల నిర్మాణం,ఇతర డెవలప్మెంట్ కోసం వినియోగిస్తున్నట్లు చెప్పారు.గత కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ పథకంలో భాగంగా వెయ్యి గృహాల నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు వివరించారు. అలాగే పంచాయతీ ప్రజా అవసరాల కోసం భూములను వినియోగిస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె పట్టణానికి సమీపంలో ఉన్న వలసపల్లె పంచాయతీ అభివృద్ధిలో రాణిస్తోందన్నారు.దీన్ని చూసి ఓర్వలేని ఎమ్మెల్యే..లారీ అసోసియేషన్ పేరుతో భూమిని కబ్జా చేసి,అందులో లారీలను పార్కింగ్ చేయించడం దుర్మార్గమన్నారు.కోర్టు స్టే విధించినా,అధికారులను లోబరచుకుని స్థలాన్ని ఖాళీ చేయకుండా దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని వాపోయారు.ఆ స్థలాన్ని ఖాళీ చేయించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు.స్థలాన్ని ఖాళీ చేయించకపోతే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. పైగా వలసపల్లె పంచా యతీలో ఎమ్మెల్యే,అధికారుల ఆటలు సాగవంటూ ఘాటుగా హెచ్చరించారు. పంచాయతీలోకి ప్రవేశించి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చూస్తూ ఊరు కోమని,దేనికైనా సిద్ధమేనంటూ తేల్చి చెప్పారు.వైసీపీ నేత నాగరాజరెడ్డి మాట్లాడుతూ వలసపల్లె పంచాయతీపై ఎమ్మెల్యే కక్ష కట్టారన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేయించడం,ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టించి, అరెస్టు చేయించడం తదితర అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా పంచాయతీలోకి ప్రవేశించి భూములను కబ్జా చేయడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు.ప్రభుత్వ భూములను అసోసియేషన్లకు కేటాయించడం సరికాదన్నారు. అసోసియేషన్ల కు మీ భూములిచ్చిఆదుకోండంటూఎమ్మెల్యేకు సూచించారు.రెడ్డికమ్యూనిటీవర్గాలనుతనపైకి ఉసిగొలుపుతూ గొడవలు పెడుతున్నారని విమర్శించారు.రెడ్డి వర్గానికి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డికి అన్యాయం జరుగుతుంటే నోరు మెదపని రెడ్డి కమ్యూనిటీ వర్గాలు తనపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.నిజమైన రెడ్లు అయితే చైర్ పర్సన్ కు మద్దతుగా నిలిచి ఆమె గౌరవం కాపాడాలంటూ నాగరాజరెడ్డి హితవు పలికారు.ఈ కార్యక్రమంలోగ్రామస్తులుసురేంద్రరెడ్డి, సాంబ శివారెడ్డి,జడ్పీటీసీమునిరెడ్డి,మనోహర్ రెడ్డి,అమంనాథ్ రెడ్డి,చెంగారెడ్డి, మహదే వరెడ్డి,జన్నే రాజేంద్రనాయుడు, నాగయ్యసుధాకర్ రెడ్డి,శ్రీనివాసులు, జయచంద్రనాయుడు, నాగులప్ప, పాల్గొన్నారు.

# మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

తక్షణ సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు - పంటల పరిశీలనలోగాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆందోళన తప్పదని మంగళవారం చాపాడు మండలంలోని నేలమట్టమైన వరి పంట పరిశీలనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తుఫాను వల్లపెను ప్రమాదం పొంచి ఉన్నదని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ముందస్తు సహాయక చర్యలకు సిద్ధం కావాలని ముందస్తు మీటింగులు పెట్టి పెడుతున్నారు తప్ప ఆచరణలో సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల వల్ల రోజువారి కూలీ చేసుకునే పేదలకు పూట గడవడమే హస్తంగా ఉన్నదని అలాంటి వారికి భోజనం ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో ఆరా కొరగా సాగు చేసిన చేతికొచ్చిన వరి పంట పూర్తిగా చేలోనే నేలకొరిగిందన్నారు. అక్కడక్కడ సాగుచేసిన మినుము, సెనగ, ఉద్యాన పంటలు నేలబట్టమయ్యాయి అన్నారు. పత్తి పంట పాడైపోయిందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉంటాయని చెబుతున్నప్పటికీ ఆచరణలో ఎక్కడ అందుబాటులో లేవని వరి కోత మిషన్లు యంత్రాలన్నీ వైసీపీ నేతల ఇళ్లలో ఉన్నాయని వారు ఆరోపించారు. యంత్రాల అందుబాటులోఉంటేసగానికిపైగాపంట నూర్పిడి సకాలంలో చేసుకునే వారన్నారు. కనీసం దాన్యం కప్పుకోవడానికి పట్టలు సరఫరా కూడా ప్రభుత్వం నిలిపేసిందనిఆవేదనవ్యక్తంచేశారు. తక్షణం ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి పంటల బీమా పెట్టుబడి రాయితీ పరిహారాన్ని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చెల్లించాలని, తక్షణం తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుపిసుబ్బరాయుడు,కే.సి.బాదుల్లా, పి శ్రీరాములు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం వి సుబ్బారెడ్డి పి భాస్కర్, ఏ వి శివరాం, పల్లవోలు రమణ, షరీఫ్, చిలుంగారి పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్‌జిల్లాకార్యదర్శి జి వలరాజు, పాల్గొన్నారు



# ప్రభుత్వ విద్యారంగంలో పొంచి ఉన్న ప్రమాదం

ఆర్ ఎస్ యు నూతన కమిటీ ఎంపికలో జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్..




**కడప మేజర్‌న్యూస్ :** నగరంలోని జాప్ కార్యాలయంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్( ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో మంగళవారం నగర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎంపిక అయిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం ప్రమాదంలో ఉందని విద్యారంగా పరిరక్షణకు రాబోయే రోజుల్లో ఉమ్మడి ఉద్యమం అవసరమని (ఆర్ ఎస్ యు) జిల్లా ప్రధానకార్యదర్శిచెన్నకేశవరెడ్డి,కడప నగర అధ్యక్షుడు హరిబాబు, నగర కార్యదర్శి సుమంత్ అన్నారు. పాఠశాలల విద్యలో అనేక మార్పులు వల్ల గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలల మూసివేత ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాల న్నారు వచ్చే విద్యా సంవత్సరం నుండి తిరిగి మళ్ళీ గ్రామీణ ప్రాంతంలో పాఠశాలలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక విభజన హామీలు సాధన కోసం కడప నగరం వేదికని, విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కిరణ్, ప్రమోద్, సాయి పాల్గొన్నారు..





# తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

– జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి – దెబ్బతిన్న వరి,టమోటా,వాణిజ్య పంటలు పరిశీలన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి డిమాండ్ చేశారు.మంగళవారం మదనపల్లె రూరల్ మండలం,అంకిశెట్టిపల్లి వద్ద జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్,పట్టణ అధ్యక్షులు జగదీష్,రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు,రూరల్ ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్,రెడ్డెమ్మ,నవాజ్,జనార్ధన్ తదితరులతో కలిసి వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ తుపాను తీవ్ర నష్టాలను మిగిల్చిందని,పంటలపై తీవ్ర ప్రభావం చూపి,రైతుల వెన్ను విరిచిందని వ్యక్తంచేశారు.పొలాల్లోని పంట పరిస్థితిని చూసి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని వివరించారు.మదనపల్లె నియోజకవర్గంలో టమోటా, వరి,ఇతర వాణిజ్య పంటలు పండిస్తున్న రైతులు అపారనష్టంచవిచూశారనిఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు,నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లో వేలాది ఎకరాలలో వరి,బొప్పాయి, అరటి,జొన్న, మొక్క జొన్న,రాగితోపాటు వంకాయ, టమోటా, బెండ,బీన్స్ తదితర కాయగూరలు, ఆకుకూరలు, పండ్లతోటలు దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, పీలేరు, రాజంపేట, రాయచోటి, కోడూరు, తంబళ్లపల్లె నియోజక వర్గాలలో అపార నష్టం వాటిల్లిందన్నారు. సాగు చేసిన పంటలో 80 శాతంపైగా నష్టం వాటిల్లిందన్నారు.అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.పాడైపోయిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని,కోత కోసిన పంట వర్షాలకు తడిచి పాడైపోయిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను అందించి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో జనసేన పార్టీ తరఫున ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. రైతులకు జరిగిన నష్టాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చే విధంగా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డెమ్మ,రూరల్ ప్రధాన కార్యదర్శి నవాజ్, కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

టిడిపి ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు



**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామ పంచాయతీలోమిచౌంగు తుఫాన్ వల్ల అరటి పంటలకు భయంకరమైన నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల. చంద్రశేఖర్ నాయుడు కోరారు. నేలపాటి శివయ్య, సింగన సుదర్శన్, నాగేశ్వరరావు, ఉమామహేశ్వం రావు,పోలినేని సుబ్బరాయుడు ముమ్మీనేని సుబ్రహ్మణ్యం, కాపెర్ల సుబ్రహ్మణ్యం,కాపెర్ల కృష్ణయ్య, మాదాల వెంకట సుబ్బమ్మ, కంచర్ల జయమ్మ, నాగినేని సుబ్రహ్మణ్యం, నాగినేని వెంకటయ్య, గ్రామంలో చాలావరకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, టి.కమ్మ పల్లి గ్రామపంచాయతీలోని బలిజపల్లి, బలిజపల్లి అరుంధతి వాడ, ఎగువరెడ్డిపల్లి, ఎగువ రెడ్డిపల్లిఅరుంధతి వాడ,మిట్టకమ్మపల్లిలో దారుణంగా పంటలు దెబ్బతిన్నాయని, రైతులు తీవ్ర దుఃఖంతో మునిగిపోయారని, నిన్నటి వరకు కరువుతో చాలీచాలనినీటితోపంటలు కాపాడుకుంటూ, రసానిక ఎరువులు రేట్లు పెరగడంతో మరి ఇంత పెట్టుబడి ఖర్చుఎక్కువ చేసి పంటలు పండించగా చేతికి అంది వచ్చిన పంటలు రాత్రికి రాత్రి మొత్తం నేలమట్టం అయ్యాయనిప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతున్నారని వెంటనేప్రభుత్వంస్పందించి, సంబంధిత అధికారులు చే పరిశీలించి రైతులందరికీ న్యాయం చేయాలని పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని కోరుతూ నష్టపరిహారం అందజేసి అన్నదాతలను కాపాడాలని కోరారు.

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

– మలిశెట్టి వెంకటరమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మీచౌంగ్ తుఫాన్ వల్లరాజంపేట నియోజకవర్గం పరిధిలోని రాజంపేట గ్రామీణ మరియు సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల్లో అరటి, బొప్పాయి పంటలు పండించిన రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారని.. వారి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలనిజనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం జనసేన నాయకులతో కలిసి ఆయన మండల పరిధిలోని మేడావారి పల్లె, ఆకేపాడు తదితర గ్రామాలలో పర్యటించి నష్టపోయిన రైతులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోతున్నారని అన్నారు. ఒక ఎకరా అరటి పండించడానికి సుమారు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని, పంట పండి చేతికి వస్తే ఒక ఎకరాకు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు రైతులకు ఆదాయం వస్తుందని, ఇటువంటి సమయంలో తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే రైతుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి వారి పంట నష్ట వివరాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సరైన సమయంలో పంట నష్టపరిహారం అందేలాచూడాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భాస్కర్ పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్ కానిస్టేబుల్ బైక్‌పై విరిగిపడ్డ చెట్టు : కానిస్టేబుల్ మృతి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** కడప – చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున చెట్టు విరిగిపడి 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ మేరకు వివరాలిలాన్నాయి. 2004 బ్యాచ్‌కు చెందిన సత్య కుమార్ (45) పిసి 226బెటాలియన్ లో పోలీసు బ్యాండ్ గ్రూప్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం విధులు నిర్వహించేందుకు స్వగ్రామమైన చెన్నూరు నుంచి బెటాలియన్‌కు బైక్ పై ప్రయాణించాడు. భాకరాపేట సమీపం వద్దకు రాగానే కానిస్టేబుల్ ప్రయాణిస్తున్న బైక్‌పై చెట్టు కొమ్మ విరిగి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు చికిత్స నిమిత్తం 108 వాహనంలో చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. రిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి కానిస్టేబుల్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిర్వహించారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నట్లు బెటాలియన్ పోలీసులు తెలిపారు.



**చెట్లను తొలగించిన సిద్దవటం పోలీసులు:** బెటాలియన్ పోలీస్ కానిస్టేబుల్ మృతికి కారణమైన చెట్టుతో పాటుగా, ఎండిపోయి రోడ్డు పక్కనున్న మరో చెట్టును సిద్దవటం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ రామ కుమార్, హోం గార్డు ప్రదీప్ లు తొలగించారు. ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు ప్రక్కనున్న ఎండిపోయి కూలేందుకు సిద్దంగా ఉన్న చెట్టును తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# వేంపల్లెలో 43.6 మీమీ వర్షపాతం నమోదు

– మండల వ్యాప్తంగా పలు పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**వేంపల్లె మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్నమిచెంగ్ తుఫాను కారణంగా వేంపల్లె మండలంలో సుమారు 43.6 మీమీ వర్షపాతం నమోదైందని వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి మండల వ్యాప్తంగా పలు పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని, రానున్న రెండు రోజులు రైతులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే తుపాను ఆగినంతరం నేల ఆరుదలకు వచ్చాక బూస్టర్ డోస్ కింద నైట్రోజన్ మరియు పొటాషియం ఎరువులను ఎకరాకు 25 కేజీల చొప్పున వేసి, మల్టీ కె-1,2 పిచికారి చేయాలని కోరారు. అంతేకాకుండా ఎలాంటి పంట నష్టం జరగలేదని, రబీ పంటలకు సంబంధించి ఆర్బికే కేంద్రాల్లో క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

# తాత్కాలిక కూరగాయల మార్కెట్లో అన్నదానం



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక కొర్రపాడు రోడ్డులోని తాత్కాలిక కూరగాయల మార్కెట్లో మంగళవారం కాలభైరవ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. కాలభైరవ స్వామి వారి చిత్రపటానికి కాలభైరవస్వామి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాసులస్వామి ప్రత్యేక పూజాకార్యక్రమాలను చేసి ప్రత్యేకంగా పూలతో, వడమాలతో అలంకరించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య నాడు అన్నప్రసాద వినియోగం జరుగుతుందని ఆయన తెలిపారు. జయంతి సందర్భంగా మధ్యాహ్నం 1500 మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ముందుగా ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయంలోని కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయిబాబ చక్రపాణి. బంగారు అంగడి శేఖర్, పెద్ద మల్లిఖార్జున, నీరజ్. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పథకాలపై సమీక్ష

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం కిసాన్ మోర్చా అధ్యక్షులు జయి ప్రకాష్ నారాయణ వర్మ , పనతల సురేష్, వాకచర్ల సుబ్బారావు లు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా పథకాలను ఎల్ఈడి స్క్రీన్ పై ప్రచారాన్ని ప్రజలకు సచివాలయం సిబ్బందికి ఆశా వర్కర్లకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, భారీ ప్రచార పర్వంగా నిర్వహించారు. పీఎం కిసాన్,జన్ ధన్ మహిళలకు తక్కువ ధరలకే గ్యాస్ తదితర పథకాలపై ప్రత్యేక అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమానికి యు ఓ పి ఆర్ డి నాగార్జున, ఏవో కామేశ్వరరావు, భారీ ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఓటరు జాబితాలో లోపాలను సరిదిద్దండి

**– ఆర్డీఓకు ఆర్.జె.వెంకటేష్,జంగాల శివరాం రాయల్ వినతి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజక వర్గంలో ఓటరు జాబితా అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటరు జాబితా వెరిఫికేషన్, ఈవీఎం యంత్రాల పనితీరుపై రాజకీయ పార్టీల నాయకులకు,అధికారులకు అవ గాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పులతడకగా ఉం దన్నారు. దీంతోపాటు అవకత వకలు ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా అర్హుల ఓట్లు తొలగించడం,దొంగ ఓట్లు చేర్చడం,ఒక వార్డులోని ఓట్లు మరో వార్డులోకి చేర్చడం,డోర్ నంబర్లు సరిగా లేకపోవడం,డబుల్ ఎంట్రీ,ఓటర్ నమోదులో టెక్నికల్ సమస్యలు, సిబ్బంది నిర్లక్ష్యం,ఇలా అనేక సమస్యలతో ఓటర్లు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,వారు పట్టించుకో లేదని వాపోయారు.ఓటరు జాబితాను పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా తయారు చేయాల న్నారు. కానీ అధికారులు,అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అర్హులఓట్లనుతొలగిస్తూ దొంగ ఓట్లు చేరుస్తున్నారని మండిపడ్డారు.దీనిపై అధికార యంత్రాంగం దృష్టి సారించి జాబితాను సరిదిద్దాలని సూచించారు. అర్హుల ఓట్లను తొలగించడం,దొంగ ఓట్లను చేర్చడంలో అధికార యంత్రాంగమే కీలక పాత్ర పోషిస్తోందని ఆరోపించారు.దీంతో ఓటరు జాబితా తప్పులతడకగా ఉందని విమర్శిం చారు. జాబితాను చక్కదిద్దే బాధ్యత అధికారులపై ఉంద న్నారు.అలాగే 18 ఏళ్లు పూర్తయిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, శంకర, హరి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశి నాయన మండలంలో సర్వసభ్య సమావేశం కీలకమైన అంశాల గురించి చర్చ

**కాశి నాయన మేజర్‌న్యూస్ :** శ్రీ అవధూత కాశి నాయన మండల సభ్య సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు కాశీనాయన మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీపీ అధ్యక్షతన జరుగు సమావేశమునకు మండల స్థాయి అధికారులు సర్పంచ్ లు , ఎం పీటీసీ లు విద్యాశాఖ రెవిన్యూ శాఖ విద్యుత్ శాఖ గృహ నిర్మాణ వ్యవసాయ శాఖ లకు సంబంధించి మరియు పండ్లతోటల పెంపకం లపై చర్చించనున్నట్లు ఎంపీడీవో మైథిలి రెడ్డి తెలిపారు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి అన్ని శాఖల అధికారులు తమ వివేక నివేదికలతో హాజరు కావలసిందిగా కోరడమైనదని తెలిపారు.

## నాటు సారా అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** నాటు సారా అమ్ముతున్న ఇద్దరి నిందితులను మంగళవారం నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్ట్ కు సంబంధించి ఎస్ఐ రామకృష్ణకథనం మేరకు.. మండలంలోని గంగాపురంపల్లికి చెందిన చిన్న రెడ్డప్ప(55) అలాగే అదే మండలంలోని ఆరిపిరెడ్డిగారిపల్లికి చెందిన సుహాసిని (30)లు వేరు వేరు చోట్ల నాటు సార అమ్ముతున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి సారా అమ్ముతున్న ఇద్దరి గ్రామాల్లో దాడులు నిర్వహించి సారా అమ్ముతుండగా ఇద్దరి చెంత సుమారు 32 లీటర్ల నాటు సారాను సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడిన నిందితులను పోలీస్ స్టేషన్కు తీసుకు వచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశా మని తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల్లో టీడీపీ ఇంచార్జ్ మాధవి రెడ్డి పర్యటన...

**వైఎస్సార్ లే అవుట్, వై జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటన....**

**కడప మేజర్ న్యూస్ :** కడప అభివృద్ధి కోసం 2150 కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో డిప్యూటీ సిఎం సమాధానం చెప్పాలి.తినడానికి అన్నం మెతుకులు లేవు అంటే మీసాలకు సంపంగి నూనె కావాలన్న చందాన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా వ్యవహార శైలి...నగరంలో అభివృద్ధి పేరిట రోడ్లన్నీ తవ్వేశారు.ఎక్కడ కనీస సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయని అధికారులు...కడప ప్రజలు తేలికపాటి వర్షాలు వస్తే తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.వైసిపీ నేతలు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదు...అయ్యా అంజాద్ బాషా ని ఆస్తులు పెంచుకోవడం లో ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పై చూపాలి.కడప నగరంలో ప్రతి పనికి అంజాద్ బాషా కు కమిషన్ వెళ్లాల్సిందే. అంజాద్ బాషా తమ్ముడు అహ్మద్, అల్లుడు ఉమర్ సెటిల్మెంట్ లు అంతా ఇంత కాదు.అంజాద్ బాషా కుటుంబం ఆస్తులు పెరిగాయి.మట్టి, ఇసుక, కబ్జాలకు కేర్ ఆఫ్ అడ్రస్ అంజాద్ బాషా..అభివృద్ధి పై మాట్లాడకుండా అనవసర రాద్ధాంతాలు.. వైఎస్సార్‌లేఅవుట్‌లోకనీస సౌకర్యాలు లేవు... రానున్న ఎన్నికల్లో ప్రజలు అంజాద్ బాషా కు బై బై చెప్తారు.సేవ్ కడప నినాదంతో ప్రజల్లోకి వెళ్తాము.



# చెరువును తలపిస్తున్న రోడ్డును బాగు చేయరా

**సిపిఎం ఆధ్వర్యంలో హైవే రోడ్డుపై వరి నాటుతు వినూత్న నిరసన**




మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు మున్సిపాలిటీ విజయ్ థియేటర్ ,అంకాలమ్మ గుడి మీదుగా వెళ్లే విజయవాడ హైవే రోడ్డును సంవత్సరాల తరబడి బాగు చేయరా ప్రజల వాహనదారుల ఇబ్బందులను పట్టించుకోరా అంటూ సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపైన నిలిచిపోయిన నీటిలో వరి నాటు నాటుతు వినూత్న నీరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్,ఎం షరీఫ్ మాట్లాడుతూరాయలసీమ లోని నడిబొడ్డున ఉన్నటువంటి మైదుకూరు మున్సిపాలిటీ విజయ థియేటర్ దగ్గర నుండి కూరగాయల మార్కెట్ వరకు హైవే రోడ్డు మీద 365 రోజులు నీరు నిల్వ ఉంటుందని దీని మరమ్మత్తును ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని వారు విమర్శించారు, నిత్యం పోరుమామిళ్ళ, గిద్దలూరు, మార్కాపురం, శ్రీశైలం, విజయవాడ ప్రాంతాలకు వందలాది వాహనాలు రాకపోకలు కలిగించే ప్రధాన రోడ్డు, శాంతినగర్, సుందరయ్య నగర్, ఇందిరమ్మ కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ, ఇతర మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలో ప్రజలు, తిరిగేటువంటి ప్రధాన రహదారి అయిన ఈ రోడ్డు సంవత్సరం పొడుగునా చెరువులు తలపిస్తుందని, అటు ఆర్ అండ్ బి అధికారులు కానీ ఇటు హైవే అధికారులు కానీ మున్సిపాలిటీ అధికారులు కానీ, ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని నిత్యం వేలది మంది తిరిగే ఈ రోడ్డు దాదాపు 30 అడుగుల వెడల్పున 300 అడుగుల పొడవుతో నీరు నిల్వ ఉండటం వలన పాదచారులు, సైకిల్ మీద వెళ్ళేటువంటి వారు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఇక్కడే కూరగాయల మార్కెట్,. అంకాలమ్మ గుడి, స్మశానం ఉన్నందున ఇక్కడికి వచ్చే రైతులు, భక్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కళ్ళముందే ఇంత కనిపిస్తున్న ఏ ఒక్క అధికారి కూడా దీనిని పట్టించుకోకపోవడం దుర్మార్గమని వారి విమర్శించారు, పొద్దున లేస్తే అభివృద్ధి పేరు చెప్పే అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే వారంలో మూడు రోజులు ఇదే రోడ్డుపై వెళుతుంటాడని మైదుకూరు పట్టణంలో ఈ రోడ్డు ఆయనకు కనిపించలేదా అని వారన్నారు. తక్షణం సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని నీరు నిలవ ఉండకుండా ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులదని, ఇప్పటికైనాఅధికారులుస్పందించని పక్షంలో ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురవయ్య, గండి సునీల్ కుమార్, రవి, శేఖర్, లక్ష్మయ్య, సుధాకర్, పోలయ్య, వెంకటేష్, హరి, జహంగీర్, భాష తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి పరిశీలన

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే వివిధ పోటీలకు సంబంధించినటువంటి క్రీడా సామాగ్రి పులివెందులకు చేరుకోగా వాటిని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పరిశీలించారు. వాటిలో భాగంగాఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా పట్టణము లోని 18 వార్డు సచివాలయం లకు సంబంధించిన క్రీడా సామాగ్రిని మునిసిపల్ కమిషనర్ వివినరసింహ రెడ్డి పరిశీలించారు. ఈ క్రీడలలో పాల్గొనటం కోసం ఇప్పటి వరకు 3385 మంది క్రీడా కారులు ధరకాస్తు చేసుకున్నారు. ఇంకా ఈ క్రీడా కార్యక్రమం లో పాల్గొనుట కు ఆసక్తి గల క్రీడా కారులు ఈ నెల 13 వ తేదీ లోపల వారి వారి పరిధిలోని సచివాలయం నందు తమ పేరు నమోదు చేసుకోవాలని కమిషనర్ తెలియజేశారు.

# మిద్ది పైనుంచి పడి భవన కార్మికునికి తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లిలో భవన నిర్మాణం పనులు చేస్తున్న భవన కార్మికుడు ప్రమాదవశాత్తు మిద్ది పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం చోటు చేసుకున్న ఘటనపై ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. స్థానిక బుగ్గ కాలువలో కాపురం ఉంటున్న సి భాస్కర్ 35 భవన నిర్మాణం పనులు చేయడానికి స్థానిక శేషమహల్ సినిమా థియేటర్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఓ నూతన భవనానికి భవన నిర్మాణం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని సహచరులుచికిత్సనిమిత్తంహుటాహుటినజిల్లాఆస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసరవిభాగండాక్టర్లుపరీక్షించిమెరుగైన వైద్యం అందించారు. అయితే అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతి రుయా ఆస్పత్రికి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు

# జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మంచాల పుష్ప రాజు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మంచాల పుష్పరాజు, జమ్మలమడుగు టౌన్ ప్రెసిడెంట్ గా పాలమతం రాజేషు, మైలవరం మండలం అధ్యక్షుడిగా తుపాకుల మహేష్ నాయుడు, పెద్దముడియం మండలం అధ్యక్షుడిగా చెన్నకేశవరెడ్డి నియమితులయ్యారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డినికలిసారు. తమను మండల అధ్యక్షులుగా నియమించినందుకు తమ వంతుబాధ్యతలనునిర్వర్తిస్తామని,ఆమేరకుకాంగ్రెస్ పార్టీ కేడర్ పట్టిష్టతకు తమ వంతు శాయి శక్తులా కృషి చేస్తామని తెలిపారు.తమకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు పిసిసి మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి రాయలసీమ కార్యదర్శి జంగా గౌతం డిసిసిప్రెసిడెంట్గుండ్లకుంటశ్రీరాములుజమ్మలమడుగుఅసెంబ్లీ సమన్వ యకర్త బండి జకరయ్య పెద్దలు సుబ్రహ్మణ్య శర్మ గార్ల కు కృతజ్ఞతలు తెలిపారు.



# మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రైతన్నలు విలవిల..



### మండలంలో వ్యవసాయ, ఉద్యానవన పంటలు నష్టం

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రైతన్నలు విలవిల్లాడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో మండలంలో వ్యవసాయ, ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లింది. మండలంలోని శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీ బాపనపల్లిలో 6ఎకరాల్లో రూ.7లక్షల పెట్టుబడితో సాగుచేసిన అరటిపంటను మిచాంగ్ తుఫాన్ ధ్వంసం చేసిందని మంగళవారం రైతు జ్యోతి వెంకట సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన మాట్లాడుతూ దాదాపు 6 ఎకరాల్లో యాలకి రకం అరటి పంటను సాగు చేశానన్నారు. మరో రెండు నెలల్లో పంట చేతికి వచ్చేదన్నారు. మిచాంగ్ తుఫాన్ ధాటికి 80 శాతం పంట ధ్వంసం అయ్యిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే మండలంలోని పెద్దపల్లి పంచాయతీ మందపల్లిలో రెవిన్యూ పొలంలో ముదిరెడ్డి ప్రసాద్ రెడ్డి 10 ఎకరాల్లో సాగుచేసిన 12 వేల అరటి చెట్లు ధ్వంసం అయ్యాయి. దాదాపు రూ.10 లక్షలు నష్టపోయినట్లు రైతులు వాపోయారు. జనవరి నెల రోజుల్లో కాయ చేతికి వచ్చి రూ.30 లక్షలు ఆదాయం వచ్చేదని మిచాంగ్ తుఫాన్ తమను ముంచేసిందని రైతులు లబోదిబో మంటున్నారు. అంతేగాకుండా మండలంలోని పెద్దపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో కాడే వెంకట రమణ, కాడే చెన్నయ్య 3 ఎకరాల్లో సాగుచేసిన 3600 చెట్లు ధ్వంసం అయ్యాయి. దాదాపు రూ.3 లక్షలు నష్టపోయినట్లు రైతులు వాపోయారు. మరో నెల రోజుల్లో కాయ చేతికి వచ్చి రూ.10 లక్షలు ఆదాయం వచ్చేదని మిచాంగ్ తుఫాన్ తమను ముంచేసిందని రైతులు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలంలోని బసిని కొండ రెడ్ల చెరువుకు చేపల వేటకు వెళ్లిన బసినికొండ రామాలయం వీధి మంచూరి కిరణ్ కుమార్(50) సోమవారం బసినికొండ లోని రెడ్ల చెరువుకు చేపల వేటకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడడం తో ఈత రాక నీటిలో మునిగి మృతి చెందాడు. మంగళవారం చెరువులో తేలాడుతు ఉండడాన్ని స్థానికులు గుర్తించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు వెంటనే సీఐ ఎన్ శేఖర్, ఎస్ఐ సుధాకర్ చెరువు వద్దకు చేరుకుని మృతదేహాన్ని స్థానికుల సాయంతో వెలికితీసి, పంచనామా అనంతరం జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనాజా మోసుకెళ్తున్న టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యకర్త మస్తాన్ మరణం టిడిపి మైనార్టీ విభాగానికి తీరనిలోటని టి టిడిపాలకమండలిమాజీసభ్యులు,టిడిపి రాయచోటి నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం మస్తాన్ జనాజా ఖబ్రస్తాన్ వరకు మోసుకెళ్తూ, మస్తాన్ పార్థివ దేహాన్ని భుజాన మోసి అంతిమ నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.మస్తాన్ కుటుంబానికి ఆయన ప్రాగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మైనార్టీ విభాగానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధైర్య పడకండి అండగామేముంటాం

### రాజంపేట నియోజకవర్గ రైతులతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటమీచోంగ్ తుఫాన్ కారణంగా రాజంపేట నియోజక వర్గంలోని పలు మండలాల్లో పంట పొలాలు దెబ్బ తిన్నాయి గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు, గాలుల వల్ల దెబ్బ తిన్న అరటి పంటలను, పరిశీలించి వెంటనే పంట నష్టంపై నివేదికను తయారు చేసి సంబంధించిన అధికారులకు, అందజేసి వీలైనంత త్వరగా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని లిఅన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష గారిని కోరిన జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి లిజిల్లా కలెక్టర్ ,జిల్లా పరిషత్ చైర్మన్ రాజంపేట మండలంలో దెబ్బ తిన్న అరటి పంటలను పరిశీలించడం జరిగింది.వారి వెంట రాజంపేట రెవిన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణ మండల తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి డి.ఎస్.పి చైతన్య, ఎస్సై భక్తవత్సలం జెడ్పిటిసి దాసరి పెంచలయ్య , ఉద్యావన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# చెక్కభజన కోలాట గురువైన బాల గురయ్యకు ఘన సన్మానం

### గాన గంధర్వ యువ గాయకునికి ఘన సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి ఆరాధన మహోత్సవంలో భాగంగా, భజన కోలాటాలు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ పెద్దలకు కోదండరామస్వామి కోలాట బృందా సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కోలాట గురువు గొడుగునూరి బాల గురయ్య, ను ఎంపీటీసీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువు బాల గురయ్య, మాట్లాడుతూ కళాకారులమైన మేము, అనేక గ్రామీణ ప్రాంతాలలో భారతీయ సంస్కృతిని అందరికీ తెలియజేసేందుకు వివిధ రూపాలలో పాటలు పాడుతూ ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలలో పేరుగాంచిన అవార్డు గ్రహీత శ్రీ ఎస్ భజన పుల్లయ్య మా గురువు కావడం ఎంతో మేము చేసిన సుకృత పూజ ఫలమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సహదేవరెడ్డిని పరామర్శించిన మండి పల్లి రామప్రసాద్ రెడ్డి

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని హస్నాపురం గ్రామ పంచాయతీ కొండా వాండ్లపల్లికి చెందిన టిడిపి నాయకుడు నర్సిపల్లి సహదేవరెడ్డిని రాయచోటి నియోజ కవర్గ టిడిపి నాయకుడు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఉదయం పరామర్శించారు. ఇటీవల సహదేవరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా టిడిపి కార్యకర్తల ద్వారావిషయం తెలుసుకొన్న రాంప్ర సాద్ రెడ్డి మంగళవారం సహదేవరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.



# సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని పూసల కాలనీలో గుడిసెలలో నివసిస్తున్న 20 కుటుంబాల పేద ప్రజలు తుఫాను కారణంగా ఎక్కడికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నవారిని గుర్తించి గతంలో ఇక్కడ డాక్టర్ గా పనిచేసిన కీర్తిశేషులు డాక్టర్ టిఎన్ సూర్యనారాయణ రెడ్డి కుమార్తె నవిత సహకారంతో 11 రకాల నిత్యవసర సరుకులను సిపిఐ రాయచోటి నియోజక వర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు,ప్రేమ్ కుమార్,షఫీరా లు మంగళ వారం గుడిసెల్లోనే పేద ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిసెలలో నివసిస్తు రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల పేదలు గత మూడు రోజులుగా తుఫాను ఈదరగాలులతో గుడిసెల్లో నుంచి బయటికి రాలేక పనులు లేకపోవడంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వారికి కావాల్సిన నిత్యవసర సరుకులను అందించి ఆదుకోవడం సంతోషదగ్గ విషయం అన్నారు.ధనికులు ఎంత మంది ఉన్నా పేదలకు సాయం అందించాలనే సేవ భావం అందరికీ రాదన్నారు. భవిష్యత్తులో దాతలు ఇలాంటి ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ వలన వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టం



### సిద్దవట్టం మండలంలో సుమారు145 ఎకరాలు నష్టం

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవట్టం మండలంలోని వివిధ గ్రామాలలో మిచాంగ్ తుఫాను ప్రభావం వలన వ్యవసాయ, ఉద్యాన పంట నష్టం సంభవించిందని మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలు మాచుపల్లి, నేకనాపురం, పెద్దపల్లె, శాఖరాజుపల్లి తదితర గ్రామాలలో తుఫాను వలన పంట నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ పంటలైన వరి 11 ఎకరాలు, ఉద్యాన పంటలైన అరటి 79 ఎకరాలు,ఉల్లి 20 ఎకరాలు ఇలా చామంతి 20 ఎకరాలు, దోస 10 ఎకరాలు, బొప్పాయి 10 ఎకరాలు మొదలైన పంటలలో సుమారు145 ఎకరాలు నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేశారు. జిల్లా ఉద్యాన అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారితో కలిసి పంట నష్టం జరిగిన పంటలను పరిశీలించామన్నారు. పంట నష్ట నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
6 డిసెంబర్ 2023

# వైసిపిపై అసంతృప్తితో రాజీనామా చేసిన వైసిపి మండల ఉపాధ్యక్షుడు డిఎస్ చంద్రభాస్కర్ రెడ్డి

### మండల ఉపాధ్యక్షుడు అయిన డి.యస్. చంద్ర భాస్కర్ రెడ్డి తన ఊరికి సేవ చేయలేని వైసిపి పై అసంతృప్తితో వ్రాయించి ఇచ్చిన రాజీనామా లేఖ





**కాజీపేట మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులైన వారికి కడప జిల్లా, ఖాజీపేట మండలము ఉపాధ్యక్షుడు అయిన డి.యస్. చంద్ర భాస్కర్ రెడ్డి తన ఊరికి సేవ చేయలేని వైసిపి పై అసంతృప్తితో వ్రాయించి ఇచ్చిన రాజీనామా లేఖ. రాజీనామా పత్రాన్ని ఎంపీపీ అబూబకర్ సిద్ధికి అందజేశారు. సందర్భంగా డి.యస్. చంద్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూమండల ఉపాధ్యక్షుడిగా రాజీనామా గురించినేను కడప జిల్లా వాసిగా దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి కుమారుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యులు వై. యస్ జగన్ మోహన్ రెడ్డి గారి అభిమానిగా వై.యస్.ఆర్.సి.పి. పార్టీలోఒక కార్యకర్తగా పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమములో నా శక్తిమేర సేవలను అందించడము జరిగినది. అందుకు ప్రతిగా నాకు ఖాజీపేట-3 ఎంపిటీసి గా అవకాశం ఇచ్చి నా గెలుపుపకు సహాయ సహకారాలు అందించడమే కాకుండా నాకు ఖాజీపేట ఉప మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతఘ్నుడను.కానీ ఎన్నికల సమయములో మనము ఇచ్చిన హామీలను 5 సం అయినను నెరవేర్చలేక పోయాము.అందులో అతి ముఖ్యమైన వాటిలో కొన్ని.2019 సం?లో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు అనగా 10-10-2018 వ తేదీన మా సుంకేసుల గ్రామములో గౌరవ ఎం.పి. అవినాష్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు సురేష్ బాబుతో కలిసి మీరు ఎన్నికల ప్రచారములో భాగంగా మా గ్రామ ప్రజలందరి సమక్షములో సుంకేసుల గ్రామానికి వక్కిలేరు కాలువ ద్వారా మరియు పెన్నానది నుంది లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించి సుంకేసుల గ్రామానికి నీటి సమస్యలేకుండా చేస్తామని హామీ ఇవ్వడమైనది. ఇప్పటికి 5 సం॥ దాటిపోయిన, నేను మా గ్రామ నాయకులు మరియు మా గ్రామ ప్రజలు - పలు పలు సందర్భాలల్లో మీకు విన్నవించుకున్ననూ సుంకేసుల గ్రామానికి అత్యంత ప్రాధ్యానమైన సాగునీటికి సంబంధించి మీరు చెప్పిన హామీలు వట్టి మాటలు అయ్యామే తప్ప ఇసుమంతైనా కార్యరూపం దాల్చలేక పోవటం చాలా భాదాకరం.ఖాజీపేట టౌన్లో రోడ్లు, ఖాజీపేట నుండి సుంకేసుల బైపాస్ రోడ్డు, సుంకేసుల బి.సి. కాలనీలో డ్రైనేజి, సుంకేసుల నుంచి నందిపాడు రోడ్డు, కమలాపురం నుండి ఖాజీపేట డబ్బుల్ రోడ్డు (వయా సుంకేసు - చెర్లోపల్లి) మరియు నందిపాడు, పేరారెడ్డి కొట్టాలు, సిద్ధాంతిపురం గ్రామాలలో సి.సి. రోడ్లు ఇంలాంటి పలు సమస్యలను నేను మండల సర్వ సభ్య సమావేశాలల్లో అటు సభ దృష్టికి మరియు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో గ్రామాలలోనికి వచ్చినప్పుడు మీ దృష్టికి చాలా సార్లు విన్నవించినప్పటికి ఇందులో వేటిని మనము పరిష్కరించలేకపోవటందురదృష్టం.మనిషి యొక్క చివరి మజిలీ స్మశానం అని అంటారు కదా, అలాంటిదా నందిపాడు కాలనీ, పేరారెడ్డి కొట్టాలు గ్రామాలల్లో ఎవ్వరైనా చనిపోతే వారికి స్మశానం లేక నేషనల్ హైవే రోడ్డు పక్కన అంత్యక్రియలు చేసుకొనే దుస్థితిని మనము ఇప్పటి వరకు పరిష్కరించలేకపోవటం అత్యంత భాధాకరం. ఖాజీపేట బస్టాండు కూడలిలో జాతిపిత మహాత్మగాంధీజి విగ్రహము సాక్షిగా 10-10-2018 వ తేదీన జరిగిన బహిరంగ సభలో మీరు మాట్లాడుగూ 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలలోపు 'రాజోలి ఆనకట్ట పూర్తి చేసి మైదుకూరు నియోజక వర్గ రైతాంగానికి సాగునీరు అందించిన తర్వాతే నేను మళ్లీ మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతాను అని వాగ్దానం చేసినారు, ఇంతవరకు రాజోలు ఆనకట్టకు సంబంధించి 4 సం? ముల క్రితం ముఖ్యమంత్రి వర్యులు వేసిన శిలాఫలకం తప్ప ఆనాటి నుండి ఈనాటి వరకు రాజోలి ఆనకట్ట ప్రస్తావననే చేయలేక పోవటం చాలా భాధాకరం.ఈ సంవత్సరములో ప్రకృతి సహకరించక తీవ్ర వర్షాభావ పరిస్థితులతో ఖాజీపేట మండలంములోని రైతన్నలు ఆవేదన చెందుతుంటే అటు ఖరీఫ్ కు గాని ఇటు రబి కి గాని కె.సి. కెనాల్ ద్వారా సక్రమముగా సాగు నీరు అందిచలేక పోవటం, మా రైతులకు ఇప్పటి వరకు కనీస భరోసా చెప్పకపోవటం భాధాకరం. సృద్ధులకు, వికలాంగులకు మరియు నితంతు మహిళలకు వాళ్ల ఇంటివద్దకే వెళ్లి వారికి పెన్షన్లు అందించే వాలంటీర్ల సేవలు మరువలేనిది. అంత మాత్రాన మైదుకూరు శాసనసభ్యులు అయిన మీరు పలు సందర్భాలల్లో నా ద్వారా ఏమీ లేదు, అంతా మీ వాలంటీర్ చూసుకుంటారు. అని మీరు మాట్లాడుతుంటే 76 సం?ముల ఈస్వతంత్ర్య భారతదేశములో ప్రజాస్వామ్యం అనే పదానికి ఒక మచ్చ అని నాకు వ్యక్తిగతంగా అనిపిస్తుంది. ఈ మాట ఎందుకుఈ సంవత్సరములో ప్రకృతి సహకరించక తీవ్ర వర్షాభావ పరిస్థితులతో ఖాజీపేట మండలంములోని రైతన్నలు ఆవేదన చెందుతుంటే అటు ఖరీఫ్ కు గాని ఇటు రబి కి గాని కె.సి. కెనాల్ ద్వారా సక్రమముగా సాగు నీరు అందిచలేక పోవటం, మా రైతులకు ఇప్పటి వరకు కనీస భరోసా చెప్పకపోవటం భాధాకరం. వృద్ధులకు, వికలాంగులకు మరియు నితంతు మహిళలకు వాళ్ల ఇంటివద్దకే వెళ్లి వారికి పెన్షన్లు అందించే నాలందీర్ఘ సేవలు మరువలేనిది. అంతమాత్రాన గౌరవ మైదుకూరు శాసనసభ్యులు అయిన మీరు పలు సందర్భాలల్లో నా ద్వారా ఏమీ లేదు, అంతా మీ వాలంటీర్ చూసుకుంటారు. అని మీరు మాట్లాడుతుంటే 76 సం?ముల ఈ స్వతంత్ర్య భారతదేశములో ప్రజాస్వామ్యం అనే పదానికి ఒక మచ్చ అని నాకు వ్యక్తిగతంగా అనిపిస్తుంది. ఈ మాట ఎందుకు అనాలని పిస్తుందంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన గౌరవ సర్పంచ్, యం.పి.టి.సి., జడ్పి.టి.సి., మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు నుంచి యం.యల్.ఏ., యం.పి. ల వరకు ఈ పదవులు ఎందుకు వీరి లక్షల రూపాయల జీత భక్యాలు ఎందుకు?2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో యం.యల్.ఏ.గా భారీ మెజారిటీతో మీరు గెలుపొందటంలోనూ, ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలల్లో మన వై.యస్.ఆర్.సి.పి., అభ్యర్తుల గెలుపులోనూ అతి మఖ్య పాత్ర పోషించిన మా ఖాజీపేట మండల కార్యకర్తల పైన మరియు నాయకుల మీద మీరు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని నాకు అనిపించింది.ఇలాంటివి చూసినప్పుడుఒకభాధ్యతగల మండల ఉపాధ్య క్షుడిగాఈవ్యవస్థలోనేను భాగస్వామిగా అయిన ందుకు నైతిక భాధ్యత వహిస్తూ ఖాజీపేట మండల ఉపాధ్యక్షుడిగా ఇక నుంచి నేను నా కర్తవ్యాలను నిర్వహించలేననిసగౌరవముగామీకు తెలియజేసు కుంటున్నాను.అసంతృప్తితోకావునతమరు దయ చేసి మండల ఉపాధ్యక్షుడిగా నా ఈ రాజీనామ లేఖను ఆమోదించగలరని తెలపడం జరిగింది.

# రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థితి అత్యంత దారుణం...

### రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పంచాయతీల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో 3 కోట్ల 50 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారాని కనీస అవసరాలు ప్రభుత్వం కల్పించటం లేదన్నారు.సీఎం జగన్ గ్రామీణ ప్రజలను చిన్న చూపు చూస్తున్నారన్నారు. త్రాగునీరు, శానిటేషన్, లైటింగ్ కల్పించటంలో విఫలం అయ్యారన్నారు. అవకాశం లేక సర్పంచు లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అప్పులు చేసి వసతులు కల్పిస్తే బిల్లులు రాక, ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన చాలాసార్లు చోటుచేసుకున్నాయన్నారు.సర్పంచుల విధులు నిధులు ప్రభుత్వం లాగేసుకుందన్నారు. అధికారాలు సర్పంచుల కు ఇవ్వకుండా సచివాల యానికి వాలంటీర్ లకు ఇచ్చారన్నారు.సర్పంచ్ కన్న వాలంటీర్ కు ఉన్న పవర్ ఎక్కువని, సర్పంచ్ కన్న వాలంటీర్ కు జీతం ఎక్కువ అన్నారు.గ్రామ పంచాయతీ ల ఆధ్వర్యంలో సర్పంచ్ ఆధీనంలో పని చేయాల్సిన పంచాయతీ సిబ్బంది,చట్ట వ్యతిరేకంగా సచివాలయాలు నిర్మించి వారికి విధులు బదిలీ చేశారన్నారు. సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు సర్పంచుల ఆధీనంలో పని చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఉపాధి హామీ నిధులు గతంలో సర్పంచ్ ఆధీనంలో వుండేవి, వైసీపీ వచ్చిన తరువాత ఉపాధి హామీ నిధులు సొంత ప్రయోజనాలకు వాడుకోవటం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం హామీ 2006 ప్రకారం నిధులను పంచాయతీలకు అప్పజెప్పాలని,సొంత పార్టీ సర్పంచుల కూడా అధికారాలు లేవు వేధింపులకు గురి చేస్తున్నారు, పాము తన పిల్లలను తానే చంపినట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ పోరాటం ప్రభుత్వం దిగివచ్చే వరకు ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి,మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, అడ్వకేట్ గుర్రప్ప యాదవ్, టప్పుమహబూబ్ బాషా,,టి డి పి జిల్లా కార్యదర్శి సి.సిద్దయ్య రాష్ట్ర సర్పంచుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు,

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి 44 జన్మదినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. పోరుమామిళ్ల పట్టణ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు స్టేట్ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకలను ఆత్మీయుల శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగాయి.



# ఎప్పుడైనా అభివృద్ధిపై చర్చలకు సిద్ధం : కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** నియోజకవర్గ లో జరిగిన అభివృద్ధి పై టీడీపీ నాయకులు చర్చలకు, తాము ఎప్పుడైనా సంక్షేమానికి, అభివృద్ధిపై చర్చలకు సిద్ధమే అని 32వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చేసి ఉంటేనే రానున్న 2024 ఎన్నికలలో తమ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కుకు, జగనన్న కాలనీలు, మంచినీరు, రోడ్లు, కాలువలు, పెన్నా నదిపై బ్రిడ్జి, ఆర్టీసీ బస్టాండ్, నూతన మార్కెట్ నిర్మిస్తుంటే, టిడిపి నాయకులు తమ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు తమ వార్డులోని సమస్యలు కౌన్సిలర్ ద్వారా నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే 15 రోజుల లోపల పనులు మొదలుపెడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తమ నాయకుడు ఎమ్మెల్యే సంపాదనపై టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని టిడిపి నాయకులు ఎవరైనా 150 కోట్లు ఇస్తే ఎమ్మెల్యే కు ఉన్న ఆస్తులపై సంతకాలను పెట్టిస్తానని సవాలు విసిరారు. వైసీపీ కార్యకర్త బెనర్జీ పై టిడిపి నాయకులు హత్యాయత్నం చేసిన నాటి నుండి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కి ప్రజలలో ఆదరణ పెరిగిందని, టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి ప్రజాధరణ కరువైందని, కారణం మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడటమేనని స్పష్టం చేశారు. బెనర్జ పై హత్య ప్రయత్నం జరిగిన తర్వాత టిడిపి ఇన్చార్జ్ కనపడక వెళ్లిపోవటమేనని ఆయన అభిప్రాయ పడ్డారు. నాయకుడు అన్నవారు సమర్థవంతంగా



ఉండాలని కార్యకర్తలను ముందుకు నడిపించి వారిలో ధైర్యాన్ని నింపాలని ఆరోపణలు కేసులు ఏ నాయకుడికైనా సర్వసాధారణమని అలాంటిది హత్యాయత్నం కేసులో ఇంచార్జ్ ప్రవీణ్ ని ముద్దాయిగా పోలీసులు పరిగణించగానే ఆయన బీదర్ కు వెళ్లి తలదాచుకోవటం ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒకసారి ఆలోచన చేసి ప్రవీణ్ మాటలు నమ్మి మోసపోవద్దని క్షణికావేశాలకు లోనై బలి కావద్దని ఆయన కార్యకర్తలను, టిడిపి నాయకులు కోరారు.